జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 19 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :155 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.


అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు : సూర్యోదయం: 5:27 , సూర్యాస్తమయం: 6:30, చంద్రోదయం : 9:35 , చంద్రాస్తమయం: 10:33 , పంచాంగం : - తిథి: శుద్ధ పంచమి రా. 10:18 వరకు, తర్వాత శుద్ధ షష్ఠి, నక్షత్రం: ఆశ్లేష మ. 3:34 వరకు, తర్వాత మఖ, యోగం: హర్షణం రా. 8:32 వరకు, తర్వాత వజ్రం, కరణం : బవ ఉ. 11:10 వరకు, తర్వాత బాలవ రా. 10:18 వరకు, తర్వాత కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- ఈ వాననీటి సంరక్షణ చర్యలతో గండం గట్టెక్కేద్దామా!
- ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు
- రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం
- ఇప్పటి నుంచే అప్రమత్త మవ్వకుంటే ఇబ్బందులే
- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సూచనలు

## తాడిపత్రి- అనంతపూర్ మధ్య

# ఎయిర్ స్ట్రిప్

రూ.30515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

తద్వారా కొత్తగా 29,677 ఉద్యోగాలు

పేద--మధ్య తరగతికి పారిశ్రామికాభివృద్ధి ఫలాలు

పారిశ్రామిక ప్రాంతాల వద్ద తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం

18వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

బెంగుళూరు-పుట్టపర్తి డిఫెన్సు కారిడార్ గా మారుతుంది. ఏరోస్పేస్ కారిడార్ గా ఈ ప్రాంతాన్ని మార్చాలి. అదేవిధంగా తాడిపత్రి- అనంతపూర్ మధ్య ఓ ఎయిర్ స్ట్రిప్ వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 18వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కంపెనీల ఏర్పాటుకు అనుమతులిచ్చారు. మొత్తంగా 50 కంపెనీలకు సంబంధించి - మిగతా3లో




## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

- నీట్ రీఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థులకు ఎన్టీయే సూచన
- జూన్ 21న నీట్ యూజీ రీ-ఎగ్జామ్ యథాతథం
- వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండాలంటూ విద్యార్థులకు ఎన్టీఏ సూచన
- పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశామని వెల్లడి



## కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు

- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రమంత్రి
- రేషన్ కార్డులపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన
- భారీగా రేషన్ కార్డులను తొలగించినట్లు వెల్లడి
- త్వరలోనే కొత్తకార్డులు జారీ చేయనున్నట్లు స్పష్టీకరణ

# ఆదాయానికి గనులు ఊపిరి



ప్రజల అభ్యున్నతికే ఖనిజ సంపద

గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రూ.19,137 కోట్ల ఆదాయ నష్టం

గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసి, పరిశ్రమలు, ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గనుల రంగంలో సమగ్ర సంస్కరణలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, గనులు -- భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. - మిగతా3లో

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు

- భారీగా తగ్గనున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు!
- పెట్రో, డీజిల్ వంటి ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్
- ప్రస్తుతం దీని ఉత్పత్తి ఖర్చు చాలా ఎక్కువ
- సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసి తర్వాత నీటిలోకి పంపి హైడ్రోజన్‌ను వేరు చేస్తున్న వైనం
- కొత్త పరిశోధనలో విద్యుత్ అవసరం లేకుండా హైడ్రోజన్ ఉత్పత్తి
- ప్యానెళ్ల ద్వారా నేరుగా నీటి నుంచి హైడ్రోజన్



## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు



- ఇంధన ధరలపై కేంద్ర మంత్రి వివరణ
- ముడి చమురు ధరలు తగ్గిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించలేమన్న సురేశ్ గోపి
- చౌకైన చమురు భారత్‌కు చేరేందుకు సమయం పడుతుందని వ్యాఖ్య



## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకూ విద్యాకానుక కిట్లు

- మంత్రి లోకేశ్ కీలక నిర్ణయం
- లక్షకు పైగా విద్యార్థినులకు తక్షణమే 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలి
- కేంద్రం ప్రవేశపెట్టిన 'పీఎంశ్రీ' నిధుల వినియోగంలో ఏపీ అగ్రస్థానంలో ఉంది
- విద్యాశాఖపై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

**అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 430 కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న లక్షకు పైగా విద్యార్థినుల కోసం తక్షణమే 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎంశ్రీ' నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే 2 లక్షల మందికి పైగా విద్యార్థులకు కూడా - మిగతా3లో

## అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు

# అత్యధిక ప్రాధాన్యం

- అన్ని కార్యక్రమాలు వారి చేతుల మీదుగానే కొనసాగిస్తాం
- గిరిజనులకు, ఆ ప్రాంతాల వారికి మేలు చేసింది మనమే
- రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీకి చెందిన నేతల సమావేశంలో మాజీ సీఎం జగన్



**తాడేపల్లి**

అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రతి కార్యక్రమం వారి చేతులమీదుగానే జరిపిస్తామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. వచ్చే రెండేళ్లు పార్టీకి ఎంతో కీలక సమయం అన్న ఆయన, ఈ రెండేళ్లు ప్రతి కార్యకర్త పార్టీని భుజాన వేసుకోవాలని, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలపై పోరాడాలని కోరారు. నిత్యం ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరి బాధ్యత తనది అని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకులతో భేటీ అవుతున్న వైయస్ జగన్, ఆ దిశలో రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు, - మిగతా3లో



## నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు 'డిజిటల్ రిజిస్ట్రీ' ఏర్పాటు

- కేంద్రం, బీసీఐలకు సుప్రీం నోటీసులు
- ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ ఐడీ ఇవ్వాలని విజ్ఞప్తి
- కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, యూజీసీకి నోటీసులు
- సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అవసరమన్న పిటిషన్

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

- కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు!
- ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాల పెరుగుదల
- 2024లో 13.5 శాతం పెరిగిన యాక్సిడెంట్లు.. కేంద్ర నివేదిక వెల్లడి
- ప్రమాదాలకు అతివేగమే ప్రధాన కారణమని గుర్తింపు
- మరణాల వృద్ధిరేటులోనూ దక్షిణ భారతంలో తెలంగాణ టాప్
- చిన్న ప్రమాదాల నమోదుతోనే సంఖ్య పెరిగిందంటున్న అధికారులుు



# నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు

దేశంలో నకిలీ న్యాయవాదుల సమస్యకు అడ్డుకట్ట వేయడంతో పాటు న్యాయవాదుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జాతీయ స్థాయిలో డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తదితర సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని గురువారం నోటీసులు జారీ చేసింది. భారత బార్ అసోసియేషన్ (బీఏఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌లో ప్రతిపాదించిన ఆలోచన వినూత్నంగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దీనిని అమలు చేయడం సాధ్యమేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.



### ప్రతి న్యాయవాదికి ప్రత్యేక గుర్తింపు

దేశవ్యాప్తంగా న్యాయవాదుల కోసం నేషనల్ డిజిటల్ రిజిస్ట్రీ ఫర్ లీగల్ ప్రొఫెషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఆర్‌ఎల్‌పీ) పేరుతో ఒక సమగ్ర డిజిటల్ వేదికను ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఇందులో ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ గుర్తింపు సంఖ్య (యూనిక్ నేషనల్ అడ్వకేట్ ఐడెంటిఫయర్) ఇవ్వాలని సూచించారు. అలాగే న్యాయవాది నమోదు స్థితి, విద్యార్హతలు, క్రమశిక్షణా చర్యల వివరాలు, ప్రాక్టీస్‌కు అర్హత వంటి సమాచారం రియల్‌టైమ్‌లో అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలని కోరారు. ప్రజలు, కోర్టులు లేదా సంబంధిత అధికారులు క్యూఆర్ కోడ్ ద్వారా న్యాయవాది వివరాలను వెంటనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### విభిన్న రాష్ట్రాల్లో విభజనతో సమస్యలు

పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుతం దేశంలో సుమారు 18 లక్షల మంది న్యాయవాదులు నమోదై ఉన్నారు. అయితే వీరి వివరాలను ఒకే చోట సమగ్రంగా ధ్రువీకరించుకునే జాతీయ స్థాయి డేటాబేస్ లేదు. ప్రస్తుతం 23 రాష్ట్ర బార్ కౌన్సిళ్లు విడివిడిగా నమోదు ప్రక్రియలు నిర్వహిస్తున్నాయని, వీటి మధ్య ఏకరీతి ప్రమాణాలు లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక న్యాయవాది విద్యార్హతలు, నమోదు చెల్లుబాటు వంటి అంశాలను ప్రజలు తక్షణం తెలుసుకునే అవకాశం ప్రస్తుతం లేదని వివరించారు. ఆ పరిస్థితుల వల్ల నకిలీ సర్టిఫికెట్లతో లేదా తప్పుడు సమాచారంతో న్యాయవాదులుగా కొనసాగుతున్న వ్యక్తులను గుర్తించడం కష్టమవుతోందని బీఏఐ అభిప్రాయపడింది. అందుకే సాంకేతికత ఆధారిత శాశ్వత వ్యవస్థ అవసరమని పేర్కొంది.

### సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

పిటిషన్‌లో మరో ముఖ్య అంశంగా సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి రూపొందించాలని కోరారు. అడ్వకేట్స్ యాక్ట్-1961లోని సెక్షన్ 49 కింద బీసీఐ దీనికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు న్యాయవాదులు సోషల్ మీడియా వేదికల్లో కోర్టు హాజరులు, కేసుల వివరాలు, వ్యక్తిగత ప్రచారం కోసం వీడియోలు, రీల్స్, ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా పోస్టు చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

### 'అసభ్య వ్యాఖ్యలు చూస్తున్నాం'

విచారణ సందర్భంగా సోషల్ మీడియా ప్రవర్తన అంశం ప్రస్తావనకు రావడంతో ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ వేదికల్లో కొందరు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. 'మేము కొన్ని నమూనాలను చూశాం. చాలా అసభ్యకరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. వాటికి న్యాయవృత్తితో ఎలాంటి సంబంధం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిజమైన న్యాయవాదులు వృత్తి నైతిక విలువలను గౌరవిస్తారని, న్యాయవాదిగా మారిన మొదటి రోజు నుంచే వృత్తి ధర్మం గురించి నేర్చుకుంటారని పేర్కొంది. న్యాయవృత్తిని అపకీర్తి పరుస్తున్న వ్యక్తులు నిజంగా వృత్తిపరమైన ప్రమాణాలను పాటించే న్యాయవాదులేనా అన్న సందేహం కూడా వ్యక్తం చేసింది.

### యువ న్యాయవాదులే భవిష్యత్తు

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి యువ న్యాయవాదుల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువ న్యాయవాదులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. దేశంలోని కొన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల్లో యువ న్యాయవాదులు తమ స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకుని విద్యా కార్యక్రమాలు, న్యాయ అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. 'మన ఆశలన్నీ యువ న్యాయవాదులు, రాబోయే తరం న్యాయవృత్తి సభ్యులపైనే ఉన్నాయి' అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

### యూజీసీ పాత్ర కూడా కీలకం

న్యాయ విద్యార్హతల ధ్రువీకరణ కోసం యూజీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. బీసీఐ గుర్తింపు పొందిన అన్ని న్యాయ కళాశాలల డిగ్రీ వివరాలను ఈ పోర్టల్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో న్యాయవాదుల విద్యార్హతలను సులభంగా ధ్రువీకరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో న్యాయ విశ్వవిద్యాలయాలను కూడా కేసులో పక్షాలుగా చేర్చాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

### పర్యవేక్షణ కమిటీ ప్రతిపాదన

ఎన్‌డీఆర్‌ఎల్‌పీ అమలును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి పురోగతి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ స్థాయి న్యాయ పరిపాలన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా ఆ డిజిటల్ రిజిస్ట్రీని అభివృద్ధి చేయడానికి న్యాయ శాఖ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు

దేశవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు మరో 3 కోట్ల కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) జాబితాల నుంచి 2.21 కోట్ల మంది అనర్హులను తొలగించిన నేపథ్యంలో కొత్త లబ్ధిదారులను చేర్చేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.



### అనర్హుల జాబితాలో 8.51 కోట్ల మంది

అనర్హుల తొలగింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలే తమ ప్రమాణాల ప్రకారం నిర్వహించాయని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఫోర్? వీలర్? వాహనాలు కలిగిన వారు సహా మొత్తం 8.51 కోట్ల మంది అనర్హుల జాబితాను కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ గుర్తించి రాష్ట్రాలకు పంపిందన్నారు. అందులో ఇప్పటివరకు 2.21 కోట్ల మందిని మాత్రమే రాష్ట్రాలు తొలగించాయని వివరించారు. కొన్ని రాష్ట్రాలు ఈ ప్రక్రియను పూర్తిచేయగా, మరికొన్ని రాష్ట్రాలు ఇంకా అనర్హులను గుర్తించే పనిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 79 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఖర్చు తగ్గించడం కాదని, నిజంగా అవసరమైన వారికి ఆహార ధాన్యాలు చేరేలా చూడడమేనని స్పష్టం చేశారు.

### ఆహార ధాన్యాలు పంపిణీ

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేసే లక్ష్యం యథావిధిగా కొనసాగుతోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్? జోషి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ డిజిటలీకరణ వల్లే లబ్ధిదారుల వివరాల ధ్రువీకరణ సులభమైందన్నారు. ప్రస్తుతం పీఎంజీకేవై కింద పంపిణీ అవుతున్న ఆహార ధాన్యాల్లో 98.5 శాతం ఆధార్ ధ్రువీకరణ, ఈ-పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పీఓఎస్) యంత్రాల ద్వారా అందుతున్నాయని చెప్పారు.

### స్మార్ట్ గోదాములు, డిపోలు

ఆహార ధాన్యాల నిల్వ, పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ గోదాములు, డిపోలు వంటి ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెడుతున్నామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. పూర్తిస్థాయి డిజిటల్ పంపిణీ వ్యవస్థ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కొవిడ్ తర్వాత ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన సహా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కారణంగా సుమారు 25 కోట్ల మంది కడు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. దీనిని ఐఎమ్?ఎఫ్?, నీతి ఆయోగ్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రస్తావించాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది ఆహార సబ్సిడీ భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, కేటాయించిన బడ్జెట్‌తోనే ప్రభుత్వం నిర్వహించగలదని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఏపీ పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పౌరసరఫరాల బియ్యం పక్కదారి పట్టకుండా బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడంతో పకడ్బందీగా సరఫరా జరుగుతోందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బాగా పర్యవేక్షించడంతో విజయవంతమైందని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు చెందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల్లో కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధి రేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగం వల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా, సుమారు 2,760 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనల కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదు కాని చిన్న చిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం మరియు ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.



## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు మరో మూడు రోజులే సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అభ్యర్థులకు కీలక సూచనలు చేసింది. జూన్ 21 (ఆదివారం) జరగనున్న ఈ పరీక్షకు ప్రశాంతంగా సిద్ధం కావాలని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్టీఏ 'ఎక్స్' వేదికగా విద్యార్థులకు భరోసానిస్తూ ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "మీరు ఎంతో కష్టపడి సిద్ధమయ్యారు. ఇప్పుడు మీ శ్రమపై నమ్మకం ఉంచాల్సిన సమయం వచ్చింది. ఆందోళన చెందకుండా, తగినంత విశ్రాంతి తీసుకుని పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చండి" అని పేర్కొంది. మే 3న జరిగిన పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్ యూజీ-2026 పరీక్ష రద్దయిన సంగతి తెలిసిందే. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఏ పునరుద్ఘాటించింది. పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అభ్యర్థులు అధికారిక సమాచారం కోసం ఎన్టీఏ వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని సూచించింది. పరీక్షల ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థుల కోసం 'మానస్' (14416) మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఎన్టీఏ సూచించింది. "ఒత్తిడికి లోనవుతుంటే మీరు ఒంటరి వారని భావించకండి. సహాయం కోరడం బలహీనత కాదు, అది మీ బలానికి నిదర్శనం" అని పేర్కొంది. నిర్ధారణ లేని సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కోరింది.

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు..

భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్‌ను భావిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి నుంచి పరిశ్రమలు, రవాణా రంగం వరకు అనేక అవసరాలకు ఉపయోగపడే ఈ స్వచ్ఛ ఇంధనాన్ని తక్కువ ఖర్చుతో తయారు చేయడం కోసం ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీకి చెందిన ఓ స్టార్టప్ కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఎండ, నీటిని ఉపయోగించి నేరుగా హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే ప్రత్యేక ప్యానెల్‌ను రూపొందించినట్లు ప్రకటించింది. జర్మనీలోని కార్ల్స్రూహే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కేఐటీ) నుంచి ఏర్పడిన 'ఫోట్రియాన్' అనే స్టార్టప్ ఈ ప్యానెల్‌ను అభివృద్ధి చేసింది. సాధారణంగా గ్రీన్ హైడ్రోజన్ తయారీకి ముందుగా సోలార్ ప్యానెల్‌లతో విద్యుత్ ఉత్పత్తి చేసి, దానితో ఎలక్ట్రోలైజర్ ద్వారా నీటిని విడదీసి హైడ్రోజన్‌ను పొందుతారు. అంటే రెండు వేర్వేరు వ్యవస్థలు అవసరం అవుతాయి. అయితే ఫోట్రియాన్ రూపొందించిన కొత్త ప్యానెల్‌లో ఈ రెండు దశలు అవసరం ఉండవని సంస్థ చెబుతోంది. ఏప్రిల్‌లో జర్మనీలో నిర్వహించిన హానోవర్ మెస్సే వాణిజ్య ప్రదర్శనలో ఒక చదరపు మీటర్ విస్తీర్ణం గల నమూనా ప్యానెల్‌ను సంస్థ ప్రదర్శించింది. ఈ ప్యానెల్ సూర్యరశ్మిని గ్రహించి, నీటిలోని అణువులను నేరుగా విడదీసి హైడ్రోజన్, ఆక్సిజన్‌లుగా మారుస్తుంది. ఇందులో ఎక్కడా విద్యుత్ ఉత్పత్తి జరగదు. 'ఫోటోక్యాటలిసిస్' అనే ప్రక్రియ ఆధారంగా ఈ సాంకేతికత పనిచేస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తాజా పరిశోధన కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగలిగే విధంగా ప్యానెళ్లను రూపొందించినట్లు ఫోట్రియాన్ వెల్లడించింది. చిన్న పరిశ్రమల నుంచి భారీ సౌర హైడ్రోజన్ కేంద్రాల వరకు వీటిని వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది.

## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు



పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రమంతి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ ఒప్పందంతో ముడిచమురు ధరలు తగ్గిన వెంటనే ఇంధన ధరలను తగ్గించలేమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన ఇదివరకు పెంచిన ధరలను వెంటనే తగ్గించలేమని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. తక్కువధరకు లభించే ముడిచమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని సురేశ్ గోపి తేల్చిచెప్పారు. ఇటీవల ఇంధన ధరల్లో నమోదైన పెరుగుదలపై స్పందించిన సురేశ్ గోపి, లీటర్?కు సుమారు రూ.3.94 మేర పెరుగుదల ప్రభావం మాత్రమే వినియోగదారలపై పడిందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గాయని చెప్పి వెంటనే ఆ పెరుగదలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. చౌకైన ముడి చమురును భారత్?కు తీసుకురావడనాకి హర్మూజ్ జలసంధి గుండా రవాణా చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఆ మార్గంలో నౌకల రాకపోకలు అధికంగా ఉండటంతో పరిస్థితులు సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు.

### పశ్చిమాసియా యుద్ధ ప్రభావం

పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని సురేష్ గోపీ తెలిపారు. పెరిగిన వ్యయభారాన్ని కొంత మేర కేంద్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకునేలా పన్నుల్లో తగ్గింపు చేయలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు వ్యవస్థను కొనసాగించాల్సిన బాధ్యతను నిర్వర్తించాయని అన్నారు.

### కేరళలో ఎయిమ్స్ ఏర్పాటుపై వ్యాఖ్యలు

కేరళలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్?) ఏర్పాటు అంశంపైనా సురేష్ గోపీ స్పందించారు. ఎయిమ్స్ ఏర్పాటు సాధారణ కొనుగోలు ప్రక్రియ కాదని, దీనికి నిర్దిష్ట విధానాలను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎయిమ్స్ కోసం గుర్తించిన ప్రదేశాల వివరాలను సంబంధిత కమిటీకి అందించాలని, అనంతరం ఆ ప్రదేశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య మంత్రి కే మురళీధరన్ ఎయిమ్స్‌ను కేరళలో ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చని చేసిన వ్యాఖ్యల్లో కొంత స్పష్టత లోపించిందని సురేష్ గోపీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చర్చించేందుకు తనను సంప్రదిస్తానని ఆరోగ్య మంత్రి చెప్పినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆహ్వానం అందలేదని వెల్లడించారు. ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ముగిశాయి. ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. తాజాగా ఇరు దేశాలు అధ్యక్షులు అవగాహన ఒప్పందంపై డిజిటల్ సంతకాలు కూడా చేశారు. ఈ ఒప్పందం కుదరడం వల్ల చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే ఈ యుద్ధం కారణంగా గత మూడు నెలలుగా చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతేకాకుండగా చమురు సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు ఏర్పాడ్డాయి. దీంతో ఈ ప్రభావం పూర్తిగా తొలగిపోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. చమురు, సహజవాయు సరఫరాలు సాధారణ స్థితికి చేరాయని షిప్పింగ్, బీమా సంస్థలు పూర్తిగా నమ్మిన తర్వాతే ధరలు స్థిరపడే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

# అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరించిన ఆయన, ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సమావేశంలో వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే.. నియోజకవర్గాల వారీగా పార్టీ వారిని కలిస్తే బాగుంటుందన్న ఆలోచనతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి నాకన్నా మీకే బాగా తెలుసు. చూస్తుండగానే రెండేళ్లు గడిచాయి. ఈ రెండేళ్లలో జరిగిన పాలన ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకు ముందు జగన్‌ను చూశాం. ఆయన 5 ఏళ్ల పాలన చూశాం. ఇప్పుడు చంద్రబాబు రెండేళ్ల పాలన మధ్య తేడా ఏమిటనేది ఈరోజు ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా ఉంది. మన 5 ఏళ్ల పాలనలో గర్వంగా చెప్పగలుగుతాను. గతంలో ఎప్పుడూ చూడని, ఎప్పుడూ జరగని విధంగా పాలన అందించాం. దీన్ని నేను గర్వంగా చెప్పగలను.



**మనం రాక ముందు.. మనం వచ్చిన తర్వాత:**

మనం రాక ముందు వరకు మ్యానిఫెస్టో అంటే ఏ మాత్రం విలువ ఉండేది కాదు. ప్రజలకు ఎన్నెన్నో చేస్తామని ఎన్నికల్లో మాట చెప్పి, ఆ తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. అదే మనం వచ్చాక, తొలిసారిగా మ్యానిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి, 99 శాతం అమలు చేసిన పార్టీ ఒక్క మన వైయస్‌ఆర్‌సీపీ మాత్రమే. బడ్జెట్ సమావేశాలకు ముందే పథకాలు, తేదీలు ప్రకటించి, క్రమం తప్పకుండా అమలు చేసింది కేవలం వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం మాత్రమే. గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరగని విధంగా పరిపాలనలో మార్పులు కూడా చేశాం. మనం రాకముందు స్కూళ్లు ఎలా ఉండేవి. ఆ తర్వాత మనం వచ్చిన తర్వాత ఎలా మారాయి అనేది నాకన్నా మీరు బాగా చెప్పగలుగు తారు. మనం రాక ముందు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ అమలు ఎలా ఉండేది. మనం వచ్చాక ఆరోగ్యశ్రీని ఎంత బాగా అమలు చేశాం. మీరే బాగా చెప్పగలరు. మనం రాకముందు వ్యవసాయం ఎలా ఉండేది? రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారు. మనం వచ్చిన తర్వాత రైతన్న ఎలా బాగు పడ్డాడు. వ్యవసాయంలో ఎలాంటి మార్పులు వచ్చాయి అన్నది మీరే బాగా చెప్పగలరు.

మనం రాక ముందు గ్రామాల్లో ఏ పథకం అందక, పరిపాలన అందక, దేనికైనా ఎవరెవరికో డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితి. అదే మన వైయస్‌ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక, పాలన ఎలా మారింది? గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలు ఎలా అందాయి? మనం వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి. అన్నీ చూపించాం. సచివాలయాల వ్యవస్థ. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్. ఇంటి గడప వద్దే ప్రభుత్వ పథకాలు అందాయి. ఇన్నిన్ని గొప్ప మార్పులు తీసుకురాగలిగాం.

విద్య, వ్యవసాయం, వైద్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చాం. దిశ యాప్‌తో మహిళలకు రక్షణ కల్పించాం. వారికి తోడుగా నిలబడ్డాం. ప్రతి గ్రామంలో ఒక మహిళా కానిస్టేబుల్ సచివాలయంలో ఉంచాం.

గిరిజనులు. గిరిజన ప్రాంతాల్లో మార్పులు:

ఇంకా ఎప్పుడూ చూడని విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కూడా మన హయాంలోనే జరిగింది. ఎప్పుడూ చూడని విధంగా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చేశాం. 3,22,528 ఎకరాలు, ఆర్ఓఎఫ్ఆర్ డీకేటీ భూముల భూపట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఒక్క ఇదే రంపచోడవరంలోనే 20 వేల మందికి 80 వేల ఎకరాల భూముల ఆర్ఓఎఫ్ఆర్ డీకే పట్టాల పంపిణీ చేశాం.

ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుడితే, వాటిలో ఒక్క మన ప్రాంతంలోనే పాడేరు, పార్వతీపురంతో పాటు, ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నంలో మూడు మెడికల్ కాలేజీలు కేవలం మన గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది. కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, సాలూరులో ట్రైబల్ యూనివర్సిటీ.. కేవలం మన గిరిజనులు బాగు పడాలి. వారు చదువుల్లో ముందుండాలన్న ఆరాటం కేవలం మన ప్రభుత్వంలోనే కనిపించింది. ఎప్పుడూ చూడని విధంగా ఐటీడీఏల పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు.. సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బట్టాయగూడెం, దోర్నాలలో తలపెట్టి, వేగంగా పనులు చేశాం. ఇవన్నీ ఒక్క వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే అని గర్వంగా చెప్పగలను. ఒక తపన, తాపత్రయంతోనే ఇవన్నీ చేయడం జరిగింది. మనుషుల జీవితాలు బాగు పడాలి. వారి బతుకులు మారాలి. చనిపోయిన తర్వాత కూడా ప్రతి ఇంట్లో నా ఫోటో ఉండాలన్న తపనతో పని చేశాం అని వెల్లడించారు.

# ఆదాయానికి గనులు ఊపిరి

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థాగత అవినీతి, అక్రమ మైనింగ్, ఇసుక దోపిడీ, కొందరి చేతుల్లో ఖనిజ సంపద కేంద్రీకరణ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న గనుల రంగాన్ని పునరుద్ధరించి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు పారదర్శకతను నెలకొల్పామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సహజ వనరులు కొద్దిమంది స్వార్థ ప్రయోజనాలకు కాకుండా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలన్న దఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత రెండేళ్లలో గనులు - భూగర్భ శాఖ పరంగా అమలు పర్చిన కార్యక్రమాలు, సాదించిన ప్రగతిని వివరించారు.



**గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రూ.19,137 కోట్ల ఆదాయ నష్టం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన శ్వేతపత్రం ద్వారా గనుల రంగంలో జరిగిన భారీ అక్రమాలను బహిర్గతం చేశామని మంత్రి తెలిపారు. 2019--2024 మధ్య కాలంలో గనుల లీజుల నిర్వహణలో లోపాలు, ఖనిజాల అక్రమ తవ్వకాలు, ఇసుక విధానంలో అవకతవకలు, వేలం విధానంలో పారదర్శకత లోపం, ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బతీసే నిర్ణయాలు వంటి కారణాలతో రాష్ట్ర ఖజానాకు మొత్తం రూ.19,137 కోట్లు నష్టం వాటిల్లినట్లు శ్వేతపత్రం ద్వారా వెల్లడించామన్నారు. కొన్ని అంశాల్లో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీలు, సీజ్‌నియరేజ్ ఫీజులు, ప్రీమియంలను కావాలనే తగ్గించడం వల్ల వేల కోట్ల రూపాయల ప్రజా ధనం నష్టపోయిందని పేర్కొన్నారు.

**మినరల్ పాలసీ..**

గనుల రంగ పునరుజ్జీవనానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని మంత్రి తెలిపారు. ఈ పాలసీ కింద వార్షిక డెడ్ రెంట్‌ను 10 రెట్ల నుంచి 5 రెట్లకు తగ్గించడంతో పాటు, కొత్త మైనింగ్ లీజుల కాలపరిమితిని 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు, లీజుల పునరుద్ధరణ కాలాన్ని 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. గతంలో అమలులో ఉన్న వేలం విధానానికి బదులుగా పారదర్శకమైన దరఖాస్తు ఆధారిత విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు పారిశ్రామిక ఖనిజాల అభివద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా గత రెండేళ్లలో 1,700కు పైగా దరఖాస్తులు అందగా, 172 కొత్త మైనింగ్ లీజులు మంజూరయ్యాయన్నారు. లీజుల మంజూరు ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.172 కోట్ల ఆదాయం సమకూరగా, గత ప్రభుత్వ కాలంతో పోల్చితే గనుల రంగంలో 262 శాతం వద్ధి నమోదైందని మంత్రి వెల్లడించారు. ఈ విధాన మార్పులు గనుల రంగంపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచి, రాష్ట్ర ఖనిజ వనరుల సమర్థ వినియోగానికి బాటలు వేసాయని ఆయన పేర్కొన్నారు.

**ఉచిత ఇసుక విధానం - ప్రజలకు భారీ ఉపశమనం..**

గత ప్రభుత్వ హయాంలో ఇసుక సరఫరాను కొద్దిమంది ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెట్టడంతో భారీ దోపిడీకి తావు కలిగిందని మంత్రి విమర్శించారు. ఆ సమయంలో టన్ను ఇసుక ధరను రూ.475 నుంచి రూ.625 వరకు నిర్ణయించడమే కాకుండా, అదనపు అక్రమ వసూళ్ల ద్వారా ప్రజలపై భారీ భారం మోపారని తెలిపారు. ఈ విధానం కారణంగా సుమారు రూ.6,940 కోట్లకు పైగా అక్రమ లాభాలు ఆర్జించబడినట్లు ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,91,85,793 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేయగా, రాష్ట్రవ్యాప్తంగా 412 ఇసుక రీచ్‌లు/డిస్పాచ్ కేంద్రాలు మరియు 238 స్టాక్ యార్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అదనంగా వర్షాకాల అవసరాలను దష్టిలో ఉంచుకుని 64 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. సమావేశంలో రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, గనులు, భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సారి వర్షాలు కూడా తక్కువేనని తెలుస్తోంది. ఈనెల 9 తేదీన నగరాన్ని కుదిపిన వర్షం తర్వాత ఆ స్థాయిలో పడలేదు. వాతావరణంలో పెనుమార్పులు వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ రానున్న రోజుల్లో నగరంలో నీటి కటకటకు సంకేతాలు. ఇప్పటి నుంచే అప్రమత్తమవ్వకుంటే ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే కురిసిన ప్రతి వాననీటి చుక్కనూ ఒడిసిపట్టాలి. ఇప్పటికే వేసిన ఇంజక్షన్ బోర్లు, తవ్విన ఇంకుడు గుంతలను పునరుద్ధరించి సిద్ధం చేసుకోవాలి.

**పూడిక నిండిపోవడంతోనే**

ఇటీవల కురిసిన వర్షాలకు గచ్చిబౌలి ప్రాంతంలోని మీనాక్షి టవర్స్ ప్రాంతం నీటమునిగింది. హైడ్రా ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ బాక్స్ డ్రైన్‌లు పూడికతో నిండిపోవడం కారణంగా ఆ పరిస్థితి తలెత్తిందని నిర్ధారించింది. వీటిలోని వరద వెళ్లేలోన ఉన్న 4 బోర్ల ద్వారా నీరు ఇంకేది. కానీ ఆ మార్గాల్లో చెత్త అడ్డురావడంతో రోడ్లు మునిగే పరిస్తితి తలెత్తింది. అందువల్ల మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పూడిక తీత చేపట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉంటుంది.



**ఇవన్నీ పునరుద్ధరిస్తే ఎంతో మేలు**

హెచ్ఎంఆర్ఎల్ 2018లో మెట్రో రైల్ కారిడార్ వెంట ఇంజక్షన్ బోర్లతో కూడిన వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు 100 చేపట్టింది. వీటితో పాటు భూగర్భజలాలను పెంపొందించేందుకు 200కుపైగా భారీ ఇంకుడు గుంతలనూ తవ్వించింది. ఒక్కో ట్యాంకు, ఇంజక్షన్ బోరుకు అప్పట్లో రూ.50 వేలును ఖర్చు చేసింది. ఖైరతాబాద్, ఎర్రమంజిల్, కూకట్‌పల్లి, మియాపూర్, జేఎన్‌టీయూ, రాయదుర్గం రూట్‌లలో వీటిని తవ్వించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైతం 50కిపైగా ఇంజక్షన్ బోర్లను వేయించింది. ఏర్పాటు చేయడమైతే చేశారు కానీ వీటి నిర్వాహణ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. చాలాచోట్ల అవి కనుమరుగయ్యాయి. వీటిని పునరుద్ధరించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి ముంపు తప్పే అవకాశముంది. ఈ ఎల్?నినో సమయంలో ఎంతగానో ఉపయోగపడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నగరంలో ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలు, కాలనీ సంఘాలు వేల సంఖ్యలో తవ్వించాయి. వాటన్నింటిలో పూడిక తీయించినట్లయితే నీరు భూమిలోకి ఇంకుతుంది. తద్వారా భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. పాత ఇంజక్షన్ బోరు ఉన్న ట్యాంకుల పైకప్పు మీదుగా నీరు వెళ్లే విధంగా శుభ్రం చేయాలి పైపుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతే తొలగించాలి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, పార్కుల్లో తీసిన ఇంకుడు గుంతలు పునరుద్ధరించడం వాటిలోకి వరదనీరు వచ్చే మార్గాలు శుభ్రం చేయించాలి నగరంలో రోడ్ల కింద తవ్విన బాక్స్? డ్రైన్లలోనూ పూడిక తీయించాలి ఇళ్ల ముందు వాననీరు ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి వాననీటి సంరక్షణపై ప్రజలకు

## తాడిపత్రి-- అనంతపూర్ మధ్య ఎయిర్ స్ట్రిప్

-మొదటిపేజీ తరువాయి

రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా మొత్తంగా 29,677 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. పారిశ్రామికాభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఏపీలో ఏర్పాటయ్యే పారిశ్రామిక ఎకో సిస్టంను రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమలు, కంపెనీలను ధనికులే స్థాపించగలరనే భావన పోయేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారిశ్రామికాభివద్ధి జరుగుతోంది. ఈ అభివద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలి. పారిశ్రామికాభివద్ధిలో భాగంగా పేద, మధ్య తరగతి వారికి ఉద్యోగాలు కల్పించడమే కాదు... సామాన్యులు కూడా కంపెనీలు స్థాపించే అవకాశం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు స్టార్టప్ కంపెనీలకు పెద్ద ఎత్తున ప్రొత్సాహం అందించాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలి. ఆర్టీఐహెచ్ పరిధిలోని స్టార్టప్ కంపెనీలకు వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు వచ్చేలా చూడాలి. ఈ విధానాన్ని విస్తతంగా ప్రోత్సహించాలి. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం ఏర్పాటు చేసే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టాలి. ఇక వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్ తయారు చేసే దిశగా విద్యా శాఖ ఆలోచన చేయాలి. పరిశ్రమలు, ప్రాజెక్టుల్లో ఎలాంటి ట్రెండ్స్ వస్తున్నాయో గమనించి దానికి అనుగుణంగా కరిక్యులమ్ రూపొందించాలి. రోబోటిక్స్ లాంటి ఆధునిక టెక్నాలజీ కోర్సులు కూడా మన విద్యా సంస్థల్లో ఉండాలి. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నాన్ సీరియస్ ప్లేయర్స్ కు ఏపీలో చోటు లేదు. ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చాక... వెంటనే పనులు మొదలు పెట్టేలా చూడాలి. పనులు ప్రారంభించని సంస్థలతో టచ్ లో ఉంటూ ఫాలో అప్ చేయాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. "ఇథనాల్ తయారీ విషయంలో ముందడుగు వేయాలి. 40 శాతం ఇథనాల్ బ్లెండ్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. అమరావతి క్వాంటం వ్యాలీకి సంబంధించి ఓ ఎకోసిస్టమ్ రావాలి. టవర్లతో పాటు టెక్నాలజీ పార్క్ రావాలి. క్వాంటం అప్లికేషన్లతో పాటు క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా రావాలి. మరోవైపు ఆటోమొబైల్ పరిశ్రమలకు శ్రీసిటీ సహా అనంతపురం జిల్లా కూడా కీలకం. తిరుపతి, శ్రీసిటీలు రాయల్ ఎన్ ఫీల్డ్, ఇసుజు, హీరో లాంటి ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయి. అనంతపురంలో కియా కార్ల ఉత్పత్తి జరుగుతోంది. పుట్టపర్తిలో 5వ జనరేషన్ ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ కేంద్రం వేగంగా గ్రౌండ్ కావాలి. ఫైటర్ జెట్ తయారీ కేంద్రం పనుల విషయంలో నిరంతరం ఫాలో అప్ చేస్తూ ఉండాలి. కేంద్రానికీ ఎప్పటికప్పుడు నివేదికలివ్వాలి. ఏమైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కారం చూపాలి అని సీఎం చంద్రబాబు సూచించారు. జొన్నగిరి గోల్డ్ మైన్ 1000 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. జొన్నగిరి అత్యంత పురాతన చరిత్ర ఉంది. ఒకప్పుడు జొన్నగిరికి స్వర్ణగిరి అని పేరుంది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇవ్వాలి. విశాఖ నగరంలో ప్రస్తుత సదుపాయాలను మరింత మెరుగు పరుస్తూనే.. శాటిలైట్ టౌన్ షిప్ లు అభివద్ధి జరిగేలా చూడాలి. పరిశ్రమలతో పాటు.. హౌసింగ్ కూడా ఉండాలి. పారిశ్రామిక ప్రాంతాల వద్ద అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు జరిగేలా చూడాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని, టీజీ భరత్, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకూ విద్యాకానుక కిట్లు

-మొదటిపేజీ తరువాయి



విద్యా కానుక కిట్ల పంపిణీ చేపడుతున్నట్లు ప్రకటించారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులను మంత్రి లోకేశ్ అభినందించారు. కడప మోడల్ లో ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభించామని, మెగా పీటీఎం నాటికి పూర్తిస్థాయిలో కిట్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 430 కేజీబీవీల్లో విద్యనభ్యసిస్తున్న 1,06,360 మంది విద్యార్థినులకు 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. కేజీబీవీలతో పాటు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటుచేయాలని మంత్రి ఆదేశించారు.

**2,03,430 మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ**

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే 2,03,430 మంది విద్యార్థులకు కూడా కిట్ల పంపిణీ చేపట్టినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసరమైన నిబంధనలను తొలగించాలని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో నిర్ణయించిన ఫీజులను స్కూళ్ల వెలుపల బోర్డులపై ప్రదర్శించడంతోపాటు పబ్లిక్ డొమైన్?లో పొందుపర్చాలన్నారు. రాష్ట్రంలోని అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం డబ్బులు అందేలా పక్కా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ పథకం అమలు కోసం పిల్లల గార్డియన్ల వివరాలను కచ్చితంగా సేకరించాలని, ఒకవేళ ఎవరూ లేని పక్షంలో ఆ నిధులను నేరుగా జిల్లా కలెక్టర్‌కు పంపి, అక్కడ నుండి పిల్లలకు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేసి, వారి చదువు పూర్తయిన తర్వాత ఆ సొమ్మును స్వతంత్రంగా వినియోగించుకునేలా ఒక శాశ్వత విధానం ఆలోచన చెయ్యాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నిర్ణయం తీసుకోవడం వలన తల్లిదండ్రులు లేని పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా, వారి భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి అన్నారు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లో అకాడమీ పుస్తకాలు : తెలుగు అకాడమీ ముద్రించే టెక్స్ట్‌బుక్స్ ప్రజలందరికీ సులభంగా అందుబాటులోకి వచ్చేలా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈ-కామర్స్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా విక్రయించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసే సదుపాయాన్ని వీలైనంత త్వరగా కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు వారి హాజరు శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

చదువులో వెనుకబడిన కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి సీతారామరాజు, పోలవరం తదితర జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఆయా జిల్లాలలో ఉపాధ్యాయుల లభ్యతను సమీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పాఠశాల హాజరు 95 శాతానికి తగ్గకుండా పక్కా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ పరీక్షల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల్లో అధికశాతం మ్యాథ్స్, సైన్స్, తెలుగు సబ్జెక్టుల్లో విఫలమవుతున్న విషయాన్ని అధికారులు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో మాతృభాష తెలుగును విస్మరించొద్దు, ఈ విషయంలో ఉపాధ్యాయులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆయా సబ్జెక్టుల్లో బ్రిడ్జి కోర్సు మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందజేయాలి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఇప్పటినుంచే వారికి అదనపు తరగతులు నిర్వహించి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని మెరుగుపర్చుడంపై టీచర్లు శ్రద్ధ వహించాలన్నార. సాధ్యమైనంత త్వరగా హైస్కూలు విద్యార్థులకు క్రోమ్ బుక్స్ తో కూడిన కంప్యూటర్ ల్యాబ్స్ అందజేతకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు.

# గిరిజన రైతులకుమినీ ట్రాక్టర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీ ఆర్.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సహకారంతో గిరిజన రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ. 90% సబ్సిడీతో ఆధునిక వ్యవసాయ యంత్రాలు అందించి రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే ఎంజీఆర్ గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయాన్ని మరింత ఆధునీకరించే దిశగా కీలక ముందడుగు ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నంనియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సహకారంతో గిరిజన రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ 90% సబ్సిడీతో ఆయిల్ ఇంజన్లు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు, మల్టీ క్రాప్ థ్రెషర్లు అందజేత గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలే లక్ష్యం నియోజకవర్గంలోని గిరిజన రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సహకారంతో సీతాంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై ఆధునిక వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఇంజన్లు, పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు, మినీ ట్రాక్టర్లు, మల్టీ క్రాప్ థ్రెషర్లు వంటి ఆధునిక వ్యవసాయ యంత్రాలను అర్హులైన గిరిజన రైతులకు



అందజేశారు. ఈ పరికరాల వినియోగం ద్వారా వ్యవసాయ పనుల్లో సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు ఉత్పాదకత కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయాన్ని ఆధునీకరించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం,సాగు ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధికి సంబంధించిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు నిరంతరం




కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ,సీతశీపేట ఐటీడీఏ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆరోగ్యం ఆనందం ఆదాయం యెగసాధన



**బనగానపల్లె :జూన్=18 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలశీలోని అభివృద్ధి కమిటీ సభ్యులైన మీకందరికీ హృదయపూర్వక అభినందనలు లియోగేంద్ర కార్యక్రమంలో భాగంగా 7-20 తేది వరకు ప్రతిరోజు టయోగ ప్రోటోకాల్ ప్రకారంఊ యోగ సాధన లో నిమగ్నమై 21-06-2026 తేదీ నాడు ఉదయం 6-8 గంటల సమయంలో జరిగే అంతర్జాతీయ యోగా డే లో పాల్గొని ఆరోగ్యము, ఆనందము, ఆదాయము, ఆత్మవిశ్వాసము తో ముందుకెళ్లడానికి అవసరమైనటువంటి అంతర్గత శక్తులను తెలుసుకొని ముందుకెళ్లడానికి యోగ సాధన ఒక ఊత కర్ర లాగా ఉపయోగపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ గారు అన్నారు వికసిత్ భారత్ 2047 వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ 2047 భాగస్వాములు కావడానికి 365 రోజులు యోగ సాధన చేయాలని మన్యశ్రీ గౌరవనీయులు ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ జీ గారు తెలియజేయడం జరిగింది ఇట్లు యోగేంద్ర కమిటీ నంద్యాల జిల్లా చైర్మన్ మరియు బనగానపల్లె యోగేంద్ర కమిటీ చైర్మన్ టీమ్

## ఘనంగా శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కు నివాళులు



**బనగానపల్లె :జూన్=18 ప్రజాజ్యోతి** అభివృద్ధి ప్రదాత, నంద్యాల నుండి యెర్రగుంటల రైల్వే లైన్,కోవెలకుంట డిగ్రీకళాశాల స్థాపనకు బనగానపల్లె మరియు కోవెలకుంట అభివృద్ధి ముఖ్య కారకులైన మహోన్నత వ్యక్తి భారత దేశంలో లోనే నంద్యాల పార్లమెంటుకు మరియు సంజామల గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చినటువంటి ఆర్యవైశ్య ముద్దుబిడ్డ మాజీ గవర్నర్ మరియు భారత దేశంలో డిప్యూటీ హోంమంత్రి దివంగత నేత గౌరవనీయులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య గారి జయంతి సందర్భంగా ఆయన కు ఇవే మా ఘన నివాళులు

# విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు ఎండోమెంట్ బహుమతి

### డాక్టర్ పి జనార్దన్ శాస్త్రి కళాశాలకు లక్ష రూపాయల వితరణ

**గుంతకల్లు జూన్ 18 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కెపి ప్రభుత్వా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈరోజు కళాశాలలో 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ అధ్యాపక అనుభవం కలిగి, వాణిజ్య విభాగాధిపతిగా, కళాశాల నిర్వహణలో భాగంగా అనేక బాధ్యతలను చేపట్టి, విజయవంతంగా పూర్తి చేసి, కళాశాల 'ఏ' గ్రేడ్ సాధించడంలో మరియు స్వయం ప్రతిపత్తిని సాధించ డంలో తమ వంతు కృషిచేసి, గత సంవత్సరం పదవి విరమణ గావించిన డా॥ పీ .జనార్ధన శాస్త్రి, వాణిజ్య విభాగంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారికి ఎండోమెంట్ బహుమతి రూపంలో నగదు ను ఇచ్చి ప్రోత్సహించే ఉద్దేశం తో, కళాశాల ప్రిన్సిపల్ డా॥ ఎ. లక్ష్మయ్య కు ఒక లక్ష రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మయ్య జనార్ధన శశాస్త్రి కి కళాశాల తరపున,




విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయ డం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ జమీల బిబి, వాణిజ్య విభాగం ఇంచార్జ్ డా॥ యు. రాఘవేంద్ర ప్రసాద్, ఎగ్జామ్ కోఆర్డినేటర్ డా॥ ఆర్. నాగరాజు, కళాశాల సూపరింటెండెంట్, వెంకటేశ్వర బాబు, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగింది.

## స్త్రీనిధి డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమం



**కోవెలకుంట్ల:జూన్=18ప్రజాజ్యోతి** నమస్కారం సార్, బిజినెస్ డెవలప్ మెంట్ శిక్షణ లో భాగంగా మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగ ప్రసాద్ సార్ మాట్లాడుతూ స్త్రీనిధి ఋణం క్రింద కోయిలకుంట్ల మండలమునకు 16 కోట్ల రూపాయలు రుణాలు దిగువ చూసించిన వ్యాపారాలకు రుణాలు ఇవ్వాలన్నారు మినీ డైరీ లకు, గొర్రెలు మరియు పొట్టేళ్లకు, న్యూట్రి గార్డెన్స్ కు, పెరటి కోళ్ల పెంపకానికి, రొట్టె పిండి మెషిన్స్, రవ్వ మెషిన్స్ కు, రైస్ మిల్లులకు, వ్యవసాయమునకు సంబందించి ఇన్పుట్ సెంటర్ లు, బిఆర్ సీ సెంటర్స్ కురుణాలు ఇవ్వడం, అరకు కాఫీ, ఇజిజి కార్ట్ మరియు మిల్లెట్ కార్ట్ మరియు షేడ్ నెట్ కు సంబందించి స్త్రీనిధి రుణాలు మంజూరు చేయవచ్చును, కావున స్త్రీనిధి నిధి నుండి పొందిన రుణాలను 100% వసులు చేయాలి అని సమావేశంలో హాజరు అయిన విఓఎ లకు మరియు ఇఒఓబిలకు తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమం లో స్త్రీనిధి మేనేజర్ అరుణ్ కుమార్ రెడ్డి మరియు సిసీలు రవి కుమార్, గోపాల్, క్రిష్ణ మూర్తి, నిర్మల పాల్గొన్నారు. ధన్యవాదములు సార్

## ప్రమాదానికి గురైన ప్రసాదును పరామర్శించిన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె:జూన్=18 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం లోని రాళ్ళకొత్తూరు గ్రామానికి చెందిన ప్రసాద్ కు రోడ్డు ప్రమాదానికి గురి అయి గాయాలు అయిన విషయాన్ని తెలుసుకొని బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి,అంబటి రవిరెడ్డి తదితరులు పాల్గోన్నారు

## పడకండ్ల గ్రామ అభివృద్ధికి శ్రీకారం రూ.75 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భూమిపూజ

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పడకండ్ల గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శ్రీకారం చుట్టారు. గ్రామంలోని కాసిరెడ్డి నాయన టెంపుల్ నుండి సిఎస్ఐ చర్చి వరకు రూ.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న 900 మీటర్ల సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. మెరుగైన రహదారులు, పారిశుధ్య వసతులు కల్పించడం ద్వారా గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు




చేపడతామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు.

## వీరవరం-రామవరం రహదారి పనులను పరిశీలించిన ఎంపీపీ తోట రవి, తోట గాంధీ



**కాకినాడ జిల్లా జూన్ 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కృషితో నిర్మాణంలో ఉన్న వీరవరం-రామవరం రహదారి పనులను ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రహదారి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా తోట రవి, తోట గాంధీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని,ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామాలు-పట్టణాలను అనుసంధానించే రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్థిక అభివృద్ధి వేగవంతమవుతుందని,రైతులు,వ్యాపారులు,విద్యార్థులకు ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగవుతాయని వివరించారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపడం కూటమి ప్రభుత్వ అభివృద్ధి విధానమని వారు స్పష్టం చేశారు.

## పలు శుభకార్యములకు ఆజరైన. బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె (సంజామల) ప్రజాజ్యోతి** సంజామల మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యస్ ఆర్ బీసీ కెనాల్ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ శ్రీ తలారి మల్కి హుసేని గారి మనవడు, మనువరాలి కేశఖండన మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మరియు యాగంటి పల్లె గ్రామానికి చెందిన శ్రీమతి పైయింటి లక్ష్మి పుల్లమ్మ చిన్నన్న దంపతుల ఆహ్వాన మెరకు వారి కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వదూవరులనుఆశీర్వదించిన శ్రీమతి బీసీ.ఇందిరా రెడ్డి

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### తహసిల్దార్ లక్ష్మీ రాజు

### మండల కేంద్రంలో కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అధికారులు

**హోళగుంద, జూన్ 19, ప్రజా జ్యోతి న్యూస్ -** భారత ఎన్నికల సంఘం, భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని మండల తహసిల్దార్ లక్ష్మీ రాజు బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక 38వ పోలింగ్ బూత్ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ లక్ష్మీరాజు స్వయంగా ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి, వారికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ విధివిధానాల ప్రకారం వివరాలను సేకరించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు దొర్లకుండా సమగ్రంగా, పారదర్శకంగా ఈ



ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, బీఎల్ఓ రమేష్, బిఎల్ఏ ఆలూరు వలి బాషా,మరియు స్థానిక ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒమ్మంగి శివారులో నాటు సారా పట్టివేత..వ్యక్తి అరెస్ట్

--ఎస్సై ఎస్ లక్ష్మికాంతం

**కాకినాడ జిల్లా జూన్ 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు పోలీసుల దాడిలో నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి,20 లీటర్ల నాటు సారాతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై లక్ష్మీకాంతం తెలిపిన వివరాల ప్రకారం ఒమ్మంగి గ్రామ శివారులో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై నాటు సారాను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పెదశంకర్లపూడికి చెందిన దాట్ల లోవరాజు (36)ను అదుపులోకి తీసుకున్నారు. అతని




వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాతో పాటు రవాణాకు ఉపయోగించిన టీవీఎస్ జూపిటర్ 125 స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై లక్ష్మికాంతం తెలిపారు.

## మృతదేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన వై. ప్రదీప్ రెడ్డి



**కౌతాళం, జూన్ 18 ప్రజా జ్యోతి**కౌతాళం మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు పోస్ట్ మారెన్న గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి, రామన్న గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రాంపురం రెడ్డి సోదరులు కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి అయనతో పాటు రామన్న గౌడ్,మాజీ ఎంపీటీసీ కే.ఈశప్ప గౌడ్ ఎంపీటీసీ టీ.లింగన్న గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు కూడా ఉన్నారు.

## ఓటరు సమగ్ర సర్వేపై ప్రత్యేక అవగాహన..



**కంబదూరు 18:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్** కంబదూరు మండల కేంద్రంలో (ఎస్ ఐ ఆర్) పై (235) వ బూత్ లో గురువారం ఇంటింటికి సర్వే కార్యక్రమం నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. సర్వేలో ఓటర్లు సహకరించాలని, నిర్లక్ష్యం వహించిన ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, పేర్కొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రజలకు ఓటరు సమగ్ర సర్వేపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వా మ్య విధానములో పాలకులను ప్రజలే ఎన్నుకోవాలని లక్ష్యంతో రాజ్యాంగ బద్ధంగా దేశ పౌరులకు ఓటు హక్కు కల్పించడం జరిగిందని ప్రతి ఓటరు తాము మెచ్చిన నాయకున్ని పాలకునిగా ఎన్నుకునే అవకాశం కల్పించే విలువైన తమ ఓటు హక్కు, కోల్పోకుండా ప్రజాస్వామ్య విధానాలకు భంగం కలగకుండా, అనర్హులను తొలగించడానికి, ఎన్నికల కమిషనర్ ఆదేశాలు సూచనలు పాటిస్తూ సంబంధిత అధికారులు కోరిన వివరాలను అందజేయాలన్నారు. సర్వే అధికారులకు అందించాల్సిన వివరాల గురించి ఓటర్లకు విరివిగా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజా, బి ఎల్ ఓ లు బిఎల్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## బిసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ



**ఆలూరు/హోళగుంద,జూన్ 18, ప్రజా జ్యోతి న్యూస్ –** భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలలో భాగంగా బిసీవై పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ వాల్మీకి ఆధ్వర్యంలో గురువారం ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు జనరల్ వార్డులోని రోగులకు పండ్లు, బ్రెడ్లు, వాటర్ బాటిళ్లను ఎల్లార్తి అర్జున్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి: ఎల్లార్తి అర్జున్ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ వాల్మీకి మాట్లాడుతూ... బిసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ భగవంతుని ఆశీస్సులతో, రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని కోరుతూ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, పాటు ఇతర వైద్య సిబ్బంది, బిసీవై పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరువలేని అమ్మ జ్ఞాపకార్థం

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో కొత్త బస్టాండ్ దగ్గర నాగిరెడ్డి కాలనీ లో. ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో విలేకర్ సుబ్బు అమ్మ. జ్ఞాపకార్థంగా 13. వా వర్ధంతి జరుపుకోవడం జరిగినది అమ్మ జ్ఞాపకార్థంగా మా కుటుంబ సభ్యులందరూ కలిసి. మా అమ్మ జ్ఞాపకార్థం. దినం జరుపుకోవడం జరిగినది. మా అమ్మని పూజించి వర్ధంతిని బంధువుల సమక్షం లో ఘనంగా జరిపించడం జరిగినది. మా అమ్మ లేని లోటు చాలా బాధాకరం. మరువలేనిది. మా మంచితనానికి మారు పేరైన. మాఅమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. లిప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు



# మంత్రి నిమ్మల రామానాయుడుని చూసి పాలకొల్లు ప్రజలు గర్వపడాలి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 18.** నియోజకవర్గం అభివృద్ధి, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడుని చూసి పాలకొల్లు నియోజకవర్గం ప్రజలు గర్వపడాలని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. పాలకొల్లులో శ్రీ రామచంద్ర గార్డెన్ వద్ద గురువారం కూటమి ప్రభుత్వం చేస్తున్న రెండేళ్ల పాలనపై ప్రజలలో ఏర్పడిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి,సంక్షేమం సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ గత ఐదేళ్ల విధ్వంసకర పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారన్నారు. ప్రధానమంత్రి సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు నడుస్తున్నద న్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తున్న మంత్రి రామానాయుడుని చూసి ఇతర నియోజకవర్గాలు ఎమ్మెల్యేలు అభివృద్ధిలో రామానాయుడుతో పోటీ పడలేక ఒక సమస్యగా చూస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధితో ఎవరు పోటీ పడలేరని కేంద్రమంత్రి పేర్కొన్నారు. 2019 24 మధ్యలో అప్పటి ప్రభుత్వ హయాంలో అప్పుడు ఎమ్మెల్యే గా ఉన్న నిమ్మల రామానాయుడును ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారని ఆయన పై దాడి చేశారని అన్నారు. అధికారంలో లేకపోయినా నిరంతరం ప్రజల కోసమే పని చేస్తూ ప్రజా సమస్యల పైనే నిమ్మల పోరాడారన్నారు. ఆయన పనితీరును బట్టి మరలా ఎమ్మెల్యే గా గెలిపించగా నిమ్మల మంత్రి అయ్యారన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు కక్షలు కార్పణ్యాలు, వేధింపుల పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించిన ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను చూచి ప్రజలు ఆనందపడుతున్నారన్నారు. భారతదేశాన్ని ఎంతో శక్తివంతమైన దేశంగా తయారు చేసిన 12 సంవత్సరాల ప్రధానమంత్రి మోడీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో టీచర్ పోస్టులు భర్తీ చేయలేదని తమ ప్రభుత్వం వచ్చిన అనతుకారంలోనే 15,346



పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లు రద్దు చేయగా కూటమి ప్రభుత్వం పునరుద్ధరించి అన్న క్యాంటీన్లలో ఇంతవరకు ఐదు కోట్ల మందికి భోజనాలు పెట్టడం జరిగిందన్నారు. 69 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకున్నా రన్నారు.. పరిపాలన దక్షిత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీ ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ సహకారంతో అభివృద్ధిలో ముందుకు వెళుతుంటే గొడ్డలి పార్టీకి అది వెన్నుపోటులా కనిపిస్తున్నదన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో గత రెండేళ్లలో వివిధ శాఖల నుండి 956 కోట్లు నిధులు మంజూరు చేయించి పాలకొల్లు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని కొన్ని పనులు చేపడుతున్నామని అన్నారు. తనకు రాజకీయ జీవితం కల్పించి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి కష్టపడుతున్నానన్నారు. ఇరిగేషన్ శాఖ నుండి 2005 కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగిందని నియోజకవర్గంలో పలు కాలువలకు రక్షణ గోడల నిర్మాణం వంతెనలు స్థానాల రేవులు కట్టటం జరిగిందనారు. పలు ప్రజలకు ఉపయోగపడే విధంగా లారీ స్టాండ్ వద్ద రూపుదిద్దుకుంటున్న 12 కోట్ల రూపాయల రెండు లైన్ల వంతెన నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు ప్రజలు తాగుతున్న మంచినీరు కలుషిత మవుతున్నందువలన 3 మండలాల ప్రజలకు ఉపయోగపడే విధంగా విజ్జేశ్వరం నుండి పైపు ద్వారా నేరుగా మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో గత రెండు ఏళ్లుగా ముఖ్యమంత్రి సహాయనిధిగా 1400 కోట్ల రూపాయలు పేదల వైద్య ఖర్చులకు అందించడం జరిగిందన్నారు. ఆక్వా రైతులకు మేలు చేసిన ప్రభుత్వం కూటమిదేనని, ఆక్వా అంటేనే చంద్రబాబు చంద్రబాబు అంటేనే ఆక్వా అని మంత్రి పేర్కొన్నారు. గతంలో విద్యుత్ యూనిట్ ధర రూ.3.86



పైసలు ఉండగా, దానిని సగానికి పైగా తగ్గించి రూ.2కు తీసుకువచ్చిన ఘనత నాటి చంద్రబాబు దేనని గుర్తుచేశారు. ఆక్వా కు రూ 1. 50 పైసల విద్యుత్ సబ్సిడీని ఆక్వా, నాన్ ఆక్వా జోన్, పది ఎకరాల నిబంధనలతో జగన్ ఎగ్గొట్టాడని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో ఆక్వా రంగానికి అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఉచితంగా అందించి రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. వైసీపీ అదనపు ట్రాన్స్ఫార్మర్ చార్జీల భారం మోపి రైతులను ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ట్రాన్స్ఫార్మర్లను అధిక ధరలకు బల్క్‌గా కొనుగోలు చేయడం వల్ల రాబోయే రోజుల్లో కూడా రొయ్య రైతులు భారాన్ని భరించాల్సి వస్తుందని అన్నారు. ఆక్వా కల్చర్‌ను దెబ్బతీసిన రైతు వ్యతిరేకి జగన్ అని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో రొయ్య ధరలు పెరుగుదల, తగ్గింపులకు అనుగుణంగా రైతులే నిర్ణయించుకునే విధంగా రైతులకు ప్రాతినిధ్యం కల్పించేలా ఓ కమిటీని వెయ్యబోతున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు టిడిపి నాయకులు జీవి రావు పెచ్చెట్టి బాబు పీతల శ్రీనివాస్ కె గౌరు నాయుడు కె రోజారమణి టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు బిజెపి నాయకులు యర్రంశెట్టి పద్మారావు జక్కంపూడి కుమార్ ఉన్నమట్ల కపర్థి జనసేన నాయకులు బోణం వెంకట నరసయ్య తులా రామలింగేశ్వరరావు రియా పాలకొల్లు పోడూరు యలమంచిలి మండలాల టిడిపి బిజెపి జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొహర్రం పండుగకు పచ్చని చెట్లు నరకవద్దు

### గజ్జెహళ్లిలో అటవీశాఖ అధికారుల అవగాహన

### అనుమతి లేకుండా చెట్లు నరికితే జైలు శిక్ష, భారీ జరిమానా



**హోళగుంద,జూన్ 18, ప్రజా జ్యోతి న్యూస్ –** మొహర్రం (పీర్ల పండుగ) సమీపిస్తున్న నేపథ్యంలో పండుగ వేడుకల కోసం పచ్చని చెట్లను నరకరాదని హొళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు బుధవారం గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పెద్ద మర్రిచెట్టు వద్ద అటవీశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... పీర్ల పండుగ సందర్భంగా గుండాలు (మంటలు) వేయడానికి వేప, రావి, మర్రి, జమ్మి, చింత వంటి పచ్చని మరియు పవిత్రమైన చెట్లను నరకడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అటవీశాఖ అనుమతి లేకుండా పచ్చని చెట్లను నరికితే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం – 2002, భారత అటవీ చట్టం– 1927 కింద చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నేరం రుజువైతే 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందనీ,రూ. 10,000 నుండి రూ. 1,00,000 వరకు భారీ జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. పండుగ సాంప్రదాయాల కోసం పచ్చని చెట్లను కాకుండా, కేవలం ఎండిపోయిన కంప చెట్లు, యూకలిప్టస్ మొద్దులు, తుమ్మ కొమ్మలను మాత్రమే ఉపయోగించాలని అధికారులు సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక్కో చెట్టు విలువ దాదాపు రూ. 33 లక్షలని శాస్త్రవేత్తలు అంచనా వేశారన్నారు. పచ్చని చెట్లను నరకడం వల్ల వర్షాలు తగ్గి కరువు వస్తుందనీ,ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందనీ గ్రామస్తులకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సి. విజయ్ భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సి. సమియుల్లా, ఏ.నాగేష్‌లతో పాటు గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక.. వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేయాలి: జగన్

### తాడేపల్లిలో రంపచోడవరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

### నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

### ప్రజలతో మమేకమై పార్టీని గ్రామస్థాయిలో మరింత బలపరచాలని పిలుపు





**ఎటపాక, జూన్ 18 (ప్రజాజ్యోతి):**తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం రంపచోడవరం శాసనసభ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై ఆయన నాయకులకు దిశానిర్దేశం చేశారు. రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు వైఎస్సార్సీపీ నియోజకవర్గ బాధ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. సమావేశంలో పాల్గొన్న వారిని జగన్ పేరుపేరునా పలకరిస్తూ వారి సేవలను అభినందించారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభా వంతో పనిచేసే కార్యకర్తలే వైఎస్సార్సీపీకి వెన్నెముక లాంటి వారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల్లోనే ఉండాలని, వారి విశ్వాసాన్ని మరింత బలపరచాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. "ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజలే మన బలం. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలి. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించుకోవాలి" అని జగన్ పిలుపునిచ్చారు. సమావేశానికి మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, మండల ప్రాదేశిక సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. జగన్‌కు ఘన స్వాగతం పలికిన శ్రేణులు పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# కోటా బియ్యం కాదు.. అక్రమార్కుల పాలిట 'కుబేర' నిధులు!

**అక్రమార్కులకు సిరులు కురిపిస్తున్న కోటా బియ్యం!**






**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు, నాడు పూట గడపడానికే నానాపాట్లు పడిన కొంతమంది రేషన్ వ్యాపారం ద్వారా నేడు కోట్లు ఆర్జించారు.గుమాస్తాలుగా సిమెంట్ షాపుల్లో పనిచేసిన వారు,పశువుల కాపరిగాను,పుల్ల ఐసులు తయారు చేసినవారు,నూకల వ్యాపారి గాను వ్యవహరించిన కొంతమంది బియ్యం వ్యాపారులుగా మారి అనంతరం పిడిఎస్ రైస్ అమ్మకాల్లో ప్రావీణ్యత సాధించి రైస్ మిల్లర్లు అయిపోయి నేడు విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు.మిగిలిన వ్యాపారాల కంటే రేషన్ బియ్యం వ్యాపారంలో లాభాలు అధికంగా వస్తుండడంతో కొంతమంది తక్కువ కాలంలోనే భారీ లాభాలు ఆర్జించి కోట్లకు పడగలెత్తి పెద్ద మనుషులుగా వ్యవహరిస్తున్నారు.నిజాయితీగా వ్యవహరించే కొద్ది మంది మాత్రం పిడిఎస్ అక్రమ వ్యాపారం చేయలేక నష్టాలు చవిచూసి ఈ వ్యాపారం నుండి తప్పుకున్నారు.పిఠాపురం ఏరియాకు సంబంధించి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైసీపీ హయాంలో ఎక్కడా లేని బలం పుంజుకుంది. కాకినాడకు చెందిన అప్పటి ప్రజా ప్రతినిధి కింగ్ మేటర్ గా వ్యవహరించడం,రేషన్ బియ్యం వ్యాపారం చేయమని మిల్లర్లను ప్రోత్సహించడంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగింది.పిడిఎస్ అక్రమ రవాణా పై పూర్తి ముందస్తు సమాచారం ఉన్నా అప్పట్లో అధికారులు చూసీ చూడనట్లు వదిలేసేవారు.కోటా బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట లేకపోవడంతో గొల్లప్రోలు, బి.ప్రత్తిపాడు,భోగాపురం,పిఠాపురం పరిసర ప్రాంతాల నుండి వేల టన్నుల పిడిఎస్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలించారు.5 సంవత్సరాల పాటు నిరంతరంగా సాగిన ఈ అక్రమ వ్యాపారంలో టన్నుకు పదివేల రూపాయలకు పైగా లాభం ఆశించినట్లు తెలియ వచ్చింది.మరోవైపు ప్రజా పంపిణీకి (సీఎంఆర్) ఏసీకే ల రూపంలో టన్నులకొద్దీ చౌక బియ్యం తరలిస్తూ (ప్రస్తుతం) కొంతమంది రైస్ మిల్లర్లు కుబేరులు అయ్యారు.అయితే ఆరుగాలం కష్టపడి పంటను సాగు చేసి మిల్లర్లకు విక్రయించే రైతుల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు తయారైంది. రైతుల వద్ద నామ మాత్రం ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసి అనంతరం కృత్రిమ కొరతతో బియ్యం,దాన్యం రేట్లను రెట్టింపు చేస్తున్నారు.ధాన్యం బస్తాకు 2 నుండి 3 కేజీల వరకు మొగ్గు పెడుతూ అన్నదాతలను అడ్డంగా దోచుకుంటున్నారు.దీంతో పెద్ద ఎత్తున లాభాలు వెనకేసుకుంటున్న రైస్ మిల్లర్లు స్థాయిని బట్టి ప్రతి ఏటా 10 నుండి 25 ఎకరాల వరకు పంట భూములు కొనుగోలు చేస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం పాపయ్య చావడి వీధిలో నూకల వ్యాపారం చేసిన ఒక రైస్ మిల్లు యజమాని పిడిఎస్ అక్రమ వ్యాపారం ద్వారా అంచలంచెలుగా ఎదిగి అక్రమ సొమ్ముతో దప దపాలుగా సుమారు 150 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి,ఖాళీ స్థలాలు,ప్లాట్లు కొనుగోలు చేయడం,పెద్దపెద్ద కార్లలో తిరుగుతుండడంతో పలువురు విస్తుపోతున్నారు.అలాగే పుల్ల ఐసుల తయారు వ్యాపారం చేసే మరో ఆసామీ రైస్ మిల్లు,అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం ద్వారా భారీ ఎత్తున (100 ఎకరాలకు పైగా) పంట భూములు,భవనాలు,ఖాళీ స్థలాలు కొనుగోలు చేసి ఖుషి జీవితం గడుపుతుండగా, పశువులకు కాపరిగా ఉన్న ఒక వ్యక్తి, చిన్నపాటి సిమెంట్ షాపు నడిపిన మరో వ్యక్తి అదే షాపులో గుమస్తాగా పనిచేసిన ఇంకో వ్యక్తి పిడిఎస్ బియ్యం వ్యాపారంలో అక్రమంగా సంపాదించిన సొమ్ముతో రైస్ మిల్లర్లుగా మారి భారీ ఎత్తున సొమ్ము సంపాదించి భూములు కొనుగోలు చేస్తున్నారు.నాడు పూట గడవడమే కష్టంగా ఉండే వీరు నేడు పెద్దపెద్ద కార్లతో తిరుగుతూ విలాసవంతమైన జీవితం గడుపుతుండడంతో పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. కాకినాడ జిల్లాలోనే కోటా బియ్యం అక్రమ రవాణాకు కేంద్ర బిందువుగా అన్న బి.ప్రత్తిపాడు గ్రామంలో అక్రమ వ్యాపారులు స్థానిక రాజకీయాలను సైతం శాసిస్తున్నారు.బి ప్రత్తిపాడు నుండి జిల్లాలో పలు రైస్ మిల్లులకు రేషన్ బియ్యం అక్రమ రవాణా నిత్యం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. విజిలెన్స్ అధికారులు అయితే ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి గతంలో మిల్లర్లకు ఉన్న ఆస్తులు,ప్రస్తుతం అక్రమ సంపాదన వివరాలు,రైస్ మిల్లర్ల బియ్యం వ్యాపారంలో లోగోట్టును వెలికి తీసి అక్రమాల బాగోతం బయట పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యమే రెండు ప్రాణాలుతీసింది, గ్యాస్, వినియోగదారులపై అవగాహన కల్పించడంలో వైఫల్యం.సిపిఐ



**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 18** డోన్ మండలం ఆవులదొడ్డి గ్రామంలో మొన్న జరిగిన గ్యాస్ పేలి ఇద్దరు మహిళలు చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని వారన్నారు ఈ సందర్భంగా. సిపిఐ మండల కార్యదర్శి నారాయణ.పట్టణ కార్యదర్శి మోటార్ రాముడు

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

సిలిండర్ పేలుడు దుర్ఘటన త్రీవ దిగ్భ్రాంతిని ఆగ్రహాన్ని కలిగిస్తుంది ఈ ప్రమాదంలో ఇద్దరు అమాయకుల ప్రాణాలు కోల్పోవడానికి పూర్తిగా సంబంధిత అధికారులు గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతుంది అవగాహన లోపం గ్యాస్ సిలిండర్ల వాడకం లీకేజీ లా గుర్తింపు మరియు ప్రమాదం నివారణపై లబ్ధిదారులకు కనీసం అవగాహన కల్పించకపోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు క్షేత్రస్థాయిలో ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించక పోవడం వల్ల ఈరోజు ఇద్దరు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి ఏజెన్సీలో తనిఖీల కరువు నిబంధనల ప్రకారం. గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారుల ఇండ్లలో కాలానికి అనుగుణంగా భద్రత తనిఖీలు చేపట్టాలి కానీ లాభార్జన ధ్యేయంగా పెట్టుకున్న ఏజెన్సీలు ఈ నిబంధనలను గాలికి వదిలేశాయి అధికారులు సైతం వీటిని పరివేక్షించడంలో నిర్లక్ష్యం వహించారు న్యాయం జరగాలి కేవలం ప్రమాదం జరిగినప్పుడు వచ్చి విచారణ పేరిట కాలయాపన చేయడం కాకుండా తక్షణమే బాధ్యులైన అధికారుల పైన సదర్ గ్యాస్ఆ ఏజెన్సీల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి మృతుల కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఎక్స్గ్రేషన్ ఆర్థిక సహాయం ప్రకటించాలి ప్రతి గ్యాస్ భద్రత ప్రమాణాలపై తక్షణమే విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి నిబంధనల పాటించని గ్యాస్ ఏజెన్సీల లైసెన్స్ రద్దు చేయాలి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా దోపిడి కూడా జరుగుతుంది గ్యాస్ కూడా తీయడం వల్ల లోపాలు కూడా తావిస్తున్నాయి గ్యాస్ సిలిండర్ల పని చేయకపోవడం దీని వెనక చాలా లోపాలు ఉన్నాయి వాటిని పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలి సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ సిపిఐ నాయకులు వరదరాజులు తదితరులు పాల్గొన్నారు

# పాలకొల్లులో కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ ర్యాలీ





**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జూన్ 18.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము పాలన చేపట్టి రెండేళ్లు అయిన సందర్భంగా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో గురువారం భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ జరిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి బిజెపి జనసేన నాయకులు ఉదయం 9 గంటలకు పూలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్దకు చేరుకోగా అక్కడి నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ లాకుల మీదుగా మెయిన్ రోడ్ ఎడ్ల బజార్ రోడ్డు నుండి పెనుమదం రోడ్డు మీదుగా రామచంద్ర గార్డెన్ వరకు సాగింది. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో పాలకొల్లు అంతా పసుపు మయంగా కనిపించింది. కూటమి నాయకులు ఉత్సాహంతో ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. మంత్రి నిమ్మల రోడ్ కు ఇరువైపున ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వేలాదిమంది కూటమి శ్రేణులతో కలిసి జరిగిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో కొంత దూరం మంత్రి నిమ్మల సైకిల్ రిక్షా నడిపారు. ర్యాలీ అనంతరం విజయోత్సవ సభ జరిగింది.

## హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప**




**జమ్మలమడుగు ప్రజా జ్యోతి న్యూస్** స్వయంకృషితో, అపారమైన పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకుని ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ వైసీపీ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు టిడిపి కార్యాలయంలో బిర్రు గుర్రప్ప మాట్లాడుతూ ఒక సాధారణ ఎస్సీ వర్గానికి చెందిన మహిళగా, జీవితంలో ఎన్నో సవాళ్లను, ఆటంకాలను ఎదుర్కొని ఈరోజు రాష్ట్ర హోం మంత్రి పదవిని అధిరోహించడం అనిత పట్టుదలకు, నిరంతర శ్రమకు నిదర్శనం. అటువంటి నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు, చవకబారు వ్యాఖ్యలు చేసి ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారు. కానీ, వారి కుట్రలు ఎప్పటికీ ఫలించవు. ప్రజల పూర్తి మద్దతుతో ఆమె మరింత బలంగా ముందుకు సాగుతారు" అని స్పష్టం చేశారు.గతంలో మహిళలను అవమానించినందుకే వైసీపీ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పారని గుర్రప్ప గుర్తుచేశారు.అంతటి పరాభవాన్ని మూటగట్టుకున్నా వైసీపీ నాయకుల్లో మార్పు రాకపోవడం సిగ్గుచేటు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మహిళా హోంమంత్రిపై మరల ఇలాంటి నీచమైన విమర్శలు చేయడం వారి సంస్కృతిని తెలియజేస్తోంది. నోరు అదుపులో పెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో సమాజమే వీరికి తగిన విధంగా బుద్ధి చెబుతుంది.రాష్ట్రంలో మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలిచిన హోంమంత్రి అనిత గారికి ప్రజాబాహుళ్యంలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే వైసీపీ నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని బిర్రు గుర్రప్ప మండిపడ్డారు.

## రెండేళ్ల పాలనకు అద్భుత స్పందన!..



**వి.ఆర్.పురం,జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**కూటమి ప్రభుత్వ,రెండేళ్ల పాలన సూపర్ హిట్ రంపచోడవరంలో విజయోత్సవ ర్యాలీలో,వరరామచంద్రాపురం, మండల తెలుగుదేశం పార్టీ బృందం పాల్గొన్నారు.డబల్ఇంజన్ సర్కార్ పాలనకు ప్రజలనుండి అనూహ్యస్పందన వస్తుందని,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కదంతొక్కిన కూటమి నాయకులు దద్దరిల్లిన రంపచోడవరం,అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథంపట్టారని రెండేళ్లపాలనకు ఇదే నిదర్శనంమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ బృందం అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు.

## శభాష్ బాలు!..



**వి.ఆర్.పురం జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**శభాష్ బాలు చిన్నవాడివైనా నీలోఅద్భుతమైన తపనఉంది.నాయకత్వలక్షణాలను పుణికి పుచ్చుకున్నావు.భవిష్యత్ లో మంచినాయకుడిగా ఎదిగేఅవకాశాలు నిండుగా ఉన్నాయి.వై.సి.పి,లో కష్టపడి పనిచేయి.ఫలితంతప్పకుండా వరిస్తుంది.అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,భుజంతట్టి రంపచోడవరం,నియోజకవర్గం చింతూరు,డివిజన్ వరరామచంద్రాపురం,మండల రాజుపేట గ్రామానికి చెందిన కరువు బాలు,ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,అభినందించారు.వివరాలు ఈవిధంగా!గురువారం అమరావతిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,నివాసంలో(తాడేపల్లి ఫ్యాలష్ లో) రంపచోడవరం నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ఒక సామాన్య కార్యకర్త కడుపు బాలు,ని,ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,అన్న మాటలు కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇచ్చాయి.ఈసమావేశంలో మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,హాజరయ్యారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- ఏఐటీయూసీ**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (ప్రజాజ్యోతి)** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈరోజు కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టి గురయ్య లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు కోరారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తూన్నారు అయితే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలకు దూరం చేశారు ప్రభుత్వం ఇచ్చే పథకాలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దేవా శ్రీనివాసరాజు నాయకులు నరసింహులు ప్రసాద్ నాగరాజు శ్రీను శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## కొండేపూడి సత్యనారాయణ కి పాత్రికేయుల నివాళి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన సీనియర్ పాత్రికేయుడు,విశాలాంధ్ర దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ కొండేపూడి సత్యనారాయణఇటీవల తనువు చాలించిన సంగతి తెలిసిందే. కాట్రేనికోన సచివాలయం వద్ద గురువారం ఆయన సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు పాత్రికేయులు హాజరయ్యారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జర్నలిస్టుగా సత్యనారాయణ సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగావీరు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో అయితా బత్తులశీను బాబు, గోనెమడతల బ్రహ్మాజీ, మట్టపర్తి రవి, కాశి సురేష్, గంటి బోస్, కొంకి రవి, జగడం శ్రీనివాస్,బడుగు శ్రీనివాస్, కాశి చక్రితదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మృతిచెందిన మేకలు!..

పెంపకందారులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి!..

ఎం.పి.పి, కారం లక్ష్మి!..



**వి.ఆర్.పురం,జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండలపరిధిలో బుధవారం,కురిసిన భారీవర్షం మరియు ఉరుములు మెరుపులు కారణంగా పిడుగుపడి మృతి చెందిన మేకల పెంపకందారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని,వరరామచంద్రాపురం,ఎం.పీ.పీ కారం లక్ష్మి,డిమాండ్ చేశారు.గురువారం ఉదయం ప్రమాదానికి గురైన మేకలుమృతి చెందిన ప్రాంతాన్ని సందర్శించారు.ఈసందర్భంగా ఎం.పి.పి,కారం లక్ష్మి,మాట్లాడుతూ, మండలంలో సంభవించిన పిడుగుపాటువల్ల పేదరైతులు,పశుపోషకులు,తమ జీవనాధార మైన మేకలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన,నిరుపేద కుటుంబాలు పశుపోషణనే నమ్ముకుని జీవిస్తున్నారని, ఇలాంటి ఊహించని ప్రకృతి విపత్తులవల్ల వారు రోడ్డునపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పశుసంవర్ధక శాఖ, రెవిన్యూ అధికారులువెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలనజరిపి, నష్టపోయిన జీవాల వివరాలను సేకరించాలని,మరణించిన ప్రతి మేకకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారాన్ని త్వరితగతిన లబ్ధిదారులకు వచ్చే విధంగా ప్రభుత్వ అధికారులు చొరవచూపాలని కోరారు. సర్వస్వం కోల్పోయి అధైర్య పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వంఅన్నివిధాలా అండగా నిలిచి భరోసాకల్పించాలని విజ్ఞప్తి చేశారు.మండలం చరిత్రలో అతిపెద్ద పిడుగుప్రమాదంగా ఈసంఘటన ఉంటుందని గతంలో ఎప్పుడు అంత పెద్దస్థాయిలో నష్టం జరిగిన దాఖలాలులేవని వాపోయారు.పశువులు నష్టపోయిన కారం మారయ్య, కారం సీతారామయ్య,కారం సీతయ్య, వుయికా లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య, ఉయిక చిన్నమ్మి, కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చేవిధంగా ప్రయత్నంచేద్దామని భరోసా ఇచ్చారు.

## 4 సంవత్సరాలుగా గైర్హాజరు

:-ఉపాధ్యాయురాల కు నోటీసులు జారీ చేసిన ఎంఈఓలు




**కౌతాళం,జూన్ 18 ప్రజా జ్యోతి** కౌతాళం పొదలకుంట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సుభాషిణి నాలుగు సంవత్సరాలుగా విధులకు హాజరు కావడం లేదు. ఉపాధ్యాయురాలుపై శాఖాపర మైన చర్యలకు డీఈఓ దృష్టికి తీసుకెళ్లి నోటీ సులు జారీ చేసినట్లు ఎంఈఓ-1,2 రామాంజినేయులు, శోభారాణి గురువారం విలేకరులకు తెలిపారు. కర్నూలుకు చెందిన సుభాషిణి 2016 జూన్ లో విధుల్లో చేరారని, 2022 మార్చి నుంచి గైర్హాజరవుతున్నారన్నారు.షోకాజ్ నోటీసులు,మెమోలు పోస్ట్ ద్వారా ఆమె ఇం టికి పంపినా ఎలాంటి సమాధానం రాలేదని తెలిపారు. విద్యాశాఖాధికారులకు నివేదిక చేయని పక్షంలో ప్రభుత్వ నియామవళి ప్రకా రంగా శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఎంఈఓలు చెప్పారు.

## పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి 5000 వేల రూపాయలు ప్రోత్సాహం అందజేసిన ఎస్ఐ లోకేష్ కుమార్..



**కంబదూరు జూన్ 18:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన ముత్యాలప్ప కుమారుడు గులగానప్ప అనే విద్యార్థి,సత్యసాయి జిల్లా,మడకశిర నియోజక వర్గం, రొళ్ళలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివి,పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 568/600 మార్కులు సాధించాడు.పేద కుసుమం సాధించిన ఈ విజయాన్ని తెలుసుకున్న కంబదూరు ఎస్సై లోకేష్ కుమార్ అతనిని అభినందిస్తూ తన వంతుగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని,అందుకు తన వంతుగా ప్రోత్సాహం ఇస్తానని ఆయన యువతకు భరోసా ఇచ్చారు.వ్యక్తిగత అభివృద్ధి,సామాజిక అభివృద్ధి,ఆర్థిక చైతన్యం సిద్ధించాలంటే ప్రతి యువత విద్యావంతుడు కావాలని ఆయన సూచించారు..తాను ఎక్కడ పనిచేసినా సరే, పేద విద్యార్థులకు,తన జీతంలో కొంత మేర ఆర్థిక సాయం చేసి,వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తాన్నారు.

## ఆక్వా రైతు దాట్ల కృష్ణంరాజు దారుణ హత్య.



**ఐ పోలవరం ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం ఐ పోలవరం మండలం కొత్త మురమళ్ళ లో రొయ్యల చెరువు వద్ద దాట్ల కృష్ణంరాజు(64)ను కొట్టి చంపి, రాళ్లు కట్టి రొయ్యల చెరువులో పడవేసిన దుండగులు. కృష్ణంరాజు రాత్రయినా ఇంటికి రాకపోవడంతో గాలించి ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు. పోలీసులు గాలింపు చేపట్టగా చెరువులో రాళ్లుతో కట్టిన కృష్ణంరాజు మృతదేహం గుర్తింపు. ముమ్మిడివరం సీఐ ఎం మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఐ పోలవరం ఎస్సై ఎంవివి రవీంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ



**నందవరం జూన్ 18(ప్రజాజ్యోతి ):**జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ జిల్లాలో నెగటివ్ పబ్లిక్ పర్సెప్షన్ గా గుర్తించబడిన అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కోసిగి మండలంలోని గొడగల్లు అంగన్‌వాడీ కేంద్రం, మంత్రాలయం మండలంలోని వగరూరు-3 అంగన్‌వాడీ కేంద్రం, నందవరం మండలంలోని హాలహర్వి-2 అంగన్‌వాడీ కేంద్రం, గోనెగండ్ల మండలంలోని కున్నూరు-2 అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందుతున్న సేవలను సమీక్షించారు.తనిఖీల సందర్భంగా ప్రీ-స్కూల్ పిల్లల హాజరు, గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల వివరాలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాలకు హాజరు కాని పిల్లల వివరాలను సేకరించి, తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే అర్హులైన గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, కేంద్రాలలో ప్రీ-స్కూల్ కార్యకలాపాలను మరింత మెరుగుపరచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సూపర్వైజర్లను ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజల్లో సానుకూల అవగాహన పెంపొందించేందు కు నాణ్యమైన సేవలు అందించాలని, బాలల పోషణ, ఆరోగ్యం మరియు ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ సూచించారు.ఈ కార్యక్రమం లో సీడీపీఓ సఫరున్నిసా బేగం ,సూపర్ వైజర్స్ నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, సురేఖ అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అడవిపై దండయాత్ర





**ఆరు జేసీబీలతో అటవీ భూముల చదునుకు యత్నం**

**ఫారెస్ట్ అధికారుల దాడి..**

**ఆరు జేసీబీ యంత్రాలు స్వాధీనం**

**హాలహర్వి జూన్ 18 ప్రజాజ్యోతి:-** పగలు ప్రజల కంటపడతామనే భయమో, లేక చట్టానికి చిక్కిపోతామనే ఆందోళనో తెలియదు గానీ.. హాలహర్వి మండలం గూళ్యం గ్రామ సమీపంలోని అటవీ భూములపై అర్ధరాత్రి దాడికి దిగిన భూకబ్జాదారుల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వానికి చెందిన అటవీ భూములను చదును చేసి కబ్జా చేసేందుకు ఏకంగా ఆరు జేసీబీలను రంగంలోకి దింపడం వెనుక ఎవరి ధైర్యం పనిచేసిందనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.విశ్వసనీయ సమాచారం మేరకు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా భారీ స్థాయిలో తవ్వకాలు కొనసాగుతుండగా అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. తవ్వకాలు పనులు చేస్తున్న ఆరు జేసీబీలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అధికారుల రాకను గమనించిన కొందరు అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. అడవిపై అర్ధరాత్రి దండయాత్ర చేసిన వారెవరు ఇంకా అనేక విషయాలపై ఫారెస్ట్ అధికారులు లోతైన విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

# రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కొత్త చరిత్ర








-ఎమ్మెల్యే బీవీ

**కూటమి ప్రభుత్వ భారీ బైక్ విజయోత్సవ ర్యాలీ**

ఎమ్మిగనూరులో కూటమి ప్రభుత్వ రెండేళ్ల సందర్భంగా నిర్వహించిన భారీ మోటార్ బైక్ ర్యాలీ, విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నమయ్య సర్కిల్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, శ్రీనివాస టాకీస్ సర్కిల్, మార్కెట్ యార్డ్ సర్కిల్, ఓం శాంతి సర్కిల్, స్టేట్ బ్యాంక్ సర్కిల్ మీదుగా కుర్నీ కళ్యాణ మండపం వరకు భారీ ఎత్తున ర్యాలీ సాగింది. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు ముని శేఖర్ రెడ్డి, పట్టణ బూత్ పరిశీలకులు పోతురాజు రవికుమార్, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తొగట నరసింహులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రేఖా గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మూడు పార్టీల జెండాలను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి “మా తెలుగు తల్లి” ప్రార్థనా గీతంతో సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా గురజాలకు చెందిన ఎస్సీ నాయకులు పెద్ద కిషన్ మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తోందని పేర్కొన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తొగట నరసింహులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేయబడిందని,జన్ ధన్ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారని అన్నారు.జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రేఖా గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతిలో కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.విజయోత్సవ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ “అగైన్... అగైన్... ఎన్డీఏ, నో అగైన్... వైసీపీ” అంటూ ప్రజల తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కొత్త చరిత్ర సృష్టించిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు తల్లికి వందనం, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం-2, అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, డీఎస్సీ ద్వారా భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా తాగునీరు, సాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్ఎలు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ మై టిడిపి యాప్ ద్వారా ప్రతి ఓటరును ధృవీకరించి ఎన్యూమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. అనంతరం కార్యకర్తలతో భోజన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , జిల్లా కమిటీ సభ్యులు, బీజేపీ కో-కన్వీనర్ తొగట నరసింహులు, జనసేన ఇన్‌చార్జి రేఖా గౌడ్, నియోజకవర్గ పరిశీలకులు మునిశేఖర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ బూత్ పరిశీలకులు పోతురాజు రవికుమార్, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ మల్లయ్య, మండల, పట్టణ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహం



**గుంతకల్లు జూన్ 18 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని వారు, ప్రతిపక్షం పై విమర్శలు చేయడం ద్వారా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేరు అని వైకాపా నాయకులు అన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా హాజరై ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన అపూ ర్వ స్పందనను జీర్ణించుకోలేక, తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు లేకపోవడంతో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడిన తీరు బాధాకర మని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మేము చేసిన అభివృద్ధిని మీ ఖాతాలో వేసుకుని రెండేళ్లు గడిపారు... మీరు స్వయంగా చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ప్రభుత్వం, ప్రతిపక్షాన్ని విమర్శించడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించా లనుకోవడం దురదృష్టకరం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం. కుటుంబంలో చిన్న చిన్న అభిప్రాయ భేదా లు సహజం. వాటిని రాజకీ య లబ్ధి కోసం వక్రీకరించడం సరైంది కాదు."నైరుతి రెడ్డి పేరును ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను నాయకు లు తీవ్రంగా ఖండించారు. ఇటీవల జరిగిన సంఘటనలో బీసీలను ఎవరూ కించపర చలేదని, పార్టీ పదవులు అను భవించి ఎన్నికల సమయంలో దూరంగా ఉన్న ఒక వ్యక్తిని ప్రశ్నించిన సందర్భాన్ని కావాలనే వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి వై. వెంకటరామి రెడ్డి కృషి మాటల్లో కాదు... పదవుల్లో బీసీలకు భాగస్వామ్యం కల్పిం చిన నాయకుడు వై. వెంకటరామిరెడ్డి అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, వంటి అనేక కీలక పదవుల్లో బీసీ వర్గాలకు అవకాశం కల్పించిన చరిత్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే. బీసీలను రాజకీయంగా ఎదిగించడంలో వై. వెంకట రామి రెడ్డి పాత్రను గుంతకల్లు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలే రు. నాయకులు మాట్లాడు తూ గుంతకల్లు నియోజక వర్గంలో బీసీలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యత కల్పిం చిన నాయకుడు వై. వెంకటరామిరెడ్డి అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేకు సూచన ఆరోపణల రాజకీయాలు మానండి... అభివృద్ధి రాజకీ యాలు చేయండి."ప్రజలు విమర్శలు కాదు, పనులు చూస్తారు." ప్రతిపక్షంపై బురద జల్లడం కంటే, ఎన్నికల హామీ లు అమలు చేయడంపై దృష్టి పెట్టండి."బీసీల పేరుతో రాజకీ యాలు చేయడం సులువు... బీసీలకు న్యాయం చేయడం గొప్ప నాయకత్వం. గుంతక ల్లు నియోజకవర్గంలో టీడీపీ లో ఏళ్ల తరబడి ఒకే పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న బీసీ కుటుంబాలు ఉన్నాయని, వాటిలో ముఖ్యంగా ఆర్. జితేంద్రగౌడ్ కుటుంబమని అలాంటి బిసి కుటుంబాలను విస్మరించింది మీరు బీసీలను పక్కన పెడుతుంది మీరు కానీ నిందలు వేస్తున్నది మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ఇలాంటి రాజకీయ ప్రయోజ నాల కోసం మాట్లాడడం తగదని నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో వైకాపా పట్టణ అధ్యక్షులు ఎండిఆర్ ఖలీల్, మండల అధ్యక్షులు పి.రాము, బీసీ సెల్ నియోజ కవర్గం అధ్యక్షులు రంగనాయ కులు, రైతు విభాగం నియోజ కవర్గం అధ్యక్షులు బాబురావు యాదవ్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పీకే. తిమ్మప్ప, హనుమంతు,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బికే. రంగస్వామి, పంచాయతీ రాజ్ నియోజకవర్గం అధ్యక్షులు కసాపురం తిక్కస్వామి, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షులు ఎంఎం. రేహమాన్, గ్రీవెన్స్ సెల్ మండల అధ్యక్షులు వెంకటేష్, మైనారిటీ సీనియర్ నాయకులు నూర్ నిజామి, వైయస్సార్ టి యు సి జిల్లా కార్యదర్శి డ్యామ్ వాలి, బీసీ సెల్ మండల అధ్యక్షులు అశోక్, ఎంపీటీసీ నాగప్ప, మాజీ ఎంపీటీసీ కసాపురం వెంకటరాముడు యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, వైయస్సార్ ఎస్ యు పట్టణ అధ్యక్షులు మణికంఠ, పట్టణ కార్యదర్శి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయానికి ఇచ్చిన పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనాలను తిరిగి విద్యార్థులకే వినియోగించండి

పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐఎస్ఎఫ్. రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు






**రాయచోటి జూన్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి నీ ప్రకటించినప్పుడు ఎస్పీ కార్యాలయం కోసం పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనాలను తాత్కాలికంగా ఎస్పీ కార్యాలయం కోసం ఇచ్చారని దీనిని తిరిగి విద్యార్థుల వసతి గృహానికే వినియోగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రాయచోటి పట్టణం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి పట్టణం నందు గల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆ కళాశాల విద్యార్థులకు వసతి గృహ భవనమును నిర్మించడం జరిగింది అని వారు అన్నారు.హాస్టల్ భవనం ను నిర్మించిన తర్వాత వివిధ జిల్లాల నుండి వందలాదిమంది విద్యార్థులు ఆ కళాశాలలో చదువుకుంటూ వసతిగృహంలో ఉండేవారని భోజనం మరియు ఇతర మౌలిక సౌకర్యాలు ఆ విద్యార్థులకు అందేవని వారు అన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వ హయాంలో నూతన జిల్లాల ప్రకటనలో భాగంగా ( 2021) లో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఎంపిక చేయడం జరిగింది అని వారు అన్నారు.రాయచోటి ప్రాంతం జిల్లా కేంద్రం కావడంతో జిల్లా కార్యాలయాల ఏర్పాటులో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయ నిర్వహణ కొరకు పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులకు మరియు సిబ్బందికి సమ్మతం లేకుండా కూడా జిల్లా అభివృద్ధికి దోహదపడాలని నిర్ణయంతో వసతి గృహ భవనమును ఎస్పీ గారి కార్యాలయ నిర్వహణకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే హాస్టల్ భవనమును ఎస్పీ గారి కార్యాలయానికి ఇచ్చిన తర్వాత కళాశాల విద్యార్థులు పట్టణంలో ఉన్నటువంటి బిసి ఎస్సి హాస్టల్స్ లో ఉంటూ 6 కిలోమీటర్ల మేర బస్సులలో ఆటోలలో ప్రయాణం చేసి ఉదయం టిఫిన్ చేసి మధ్యాహ్నం తిరిగి హాస్టల్ కు వెళ్లి తిని రావడానికి వీలు లేక ఉదయం చేసిన భోజనాన్నే తీసుకొని వచ్చి మధ్యాహ్నం తిని తిరిగి మళ్ళీ హాస్టల్స్ కి వెళ్లే పరిస్థితి వారికి నెలకొని ఉందని వారు మండిపడ్డారు. అంతేకాకుండా ప్రభుత్వ హాస్టల్స్ లో సీట్లు దొరకక ప్రైవేట్ హాస్టల్స్ లో నాలుగు వేల నుండి 5వేల రూపాయల వరకు డబ్బులు కట్టి వారు ఉండాల్సినటువంటి పరిస్థితి నెలకొని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఇప్పుడున్నటువంటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2025 లో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ప్రాంతం నుండి మదనపల్లి ప్రాంతానికి తరలించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం తరలిపోవడంతో జిల్లా కార్యాలయాలు అన్నీ కూడా మదనపల్లి ప్రాంతానికి తరలిపోయాయి అని అన్నారు. ఎస్పీ కార్యాలయ నిర్వహణకు తాత్కాలికంగా ఇచ్చినటువంటి పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థుల వసతృహ భవనమును తిరిగి ఆ కళాశాల విద్యార్థులకు అప్పజెప్పాలని తద్వారానే వివిధ జిల్లాల నుండి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసించే పేద మధ్యతరగతి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించిన వారు అవుతారని లేనిపక్షంలో పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహ భవనం తిరిగి ఆకళాశాల విద్యార్థులకు అప్పజెప్పేంత వరకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రమణ నారాయణ మణికుమార్ నాగార్జున లోకేష్ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి పంచాయతీలో రాయితీ పై వేరుశనగ విత్తన పంపిణీ



**కంబదూరు జూన్ 18:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని గొల్లపల్లి పంచాయతీలో రైతులకు 40 శాతం రాయితీతో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి మహేష్, దండ వెంకటేశులు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు రైతులకు వర్షాకాల సాగుకు అవసరమైన వేరుశనగ విత్తనాలను అందుబాటులో ఉంచి పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.గొల్లపల్లి సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విత్తనాలను స్వీకరించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టికల్ అసిస్టెంట్ సునీల్ ,నాయక్ టీడీపీ యువ నాయకులు బిల్లే ప్రభాకర్, వడ్డే కిష్టప్ప, ఆంజనేయులు. వెంకట రమణ గ్రామ కమిటీ అధ్యక్షులు సన్నతిమ్మ. ప్రసాద్ రైతులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## గూడా విజయరాజు ను పరామర్శించిన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు



**తాళ్లపూడి, జూన్ 18, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర వైసీపి పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రెటరీ మరియు సాయిస్ఫూర్తి హాస్పిటల్స్ సీఈవో గూడ విజయరాజు ఇటీవల అస్వస్థకు గురై హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని తాళ్లపూడిలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విజయరాజును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు గురువారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విజయ రాజు త్వరగా కోలుకుని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వంబోలు పోసిబాబు, కొమ్మిరెడ్డి నారాయణ, కొయ్యే దుర్గారావు,నామా ప్రకాశం తదితరులు ఉన్నారు

## నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా దేశాయ్ నెట్వర్క్ అధినేత



**ఎమ్మిగనూరు,జూన్18 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో బిజెపి ఓబీసీ మోర్చా ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు గురుమూర్తి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేశాయ్ నెట్వర్క్ అధినేత బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురు రాజ్ దేశాయ్ కి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గురుమూర్తి కొత్త ఇంటి ప్రారంభోత్సవం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు నియొజకవర్గం సినియర్ నాయకులు బివిఎల్ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, బిజెపి కార్యకర్త పార్లపల్లి రామకృష్ణ, నందవరం మండలం మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, బిజెపి పార్టీ నందవరం మండలం ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కల్లెల శివ, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ పి.శివ, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేతంచర్లలో హెచ్‌పి గోకుల్ గ్యాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**బేతంచర్ల, జూన్ 18,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని హెచ్ పి గోకుల్ గ్యాస్ ఆధ్వర్యంలో వంట గ్యాస్ సిలిండర్ల సురక్షిత వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వినియోగదారులు మరియు ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరి ప్రసాద్ హాజరై మాట్లాడారు. నేటి కాలంలో వంట గ్యాస్ ప్రతి ఇంటిలోనూ అత్యవసర అవసరంగా మారిందని, అయితే దానిని ఉపయోగించేటప్పుడు తగిన భద్రతా నియమాలు పాటించకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, లీకేజీ వంటి సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల సురక్షిత వినియోగం, నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బంది ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వెంకట్, పంకజ్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ అసిమ్, హెచ్‌పి గ్యాస్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర: ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై హెల్త్ వర్కర్లకు ప్రత్యేక శిక్షణ



**బేతంచెర్ల,జూన్ 18,ప్రజా జ్యోతి)**బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించిన ఈ సామర్థ్య పెంపుదల (కెపాసిటీ బిల్డింగ్) శిక్షణలో సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పరిశుభ్రత పరిరక్షణ వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ శిక్షణ పొందిన హెల్త్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు ఇకపై ప్రతి ఇంటికీ స్వచ్ఛత సందేశాన్ని తీసుకెళ్లి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తస్లీమా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు షబానా, జగదీష్, నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దాడులు మూడు కేసులు నమోదు.



ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణారావు.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** ఆంధ్ర ప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పాతపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్ట్ షాపుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తునామని అందులో భాగముగా ఎన్ఫోర్స్మెంట్ విభాగం వారు సారవకోట మండలంలోని బురుజువాడ గ్రామములో ఒక కేసు మరియు పాతపట్నం మొబైలు మరియు స్టేషన్ సిబ్బంది కలిసి గోవర్ధనపురం లో రెండు కేసులు కలిపి మొత్తము మూడు బెల్ట్ కేసులు నమోదు చేశామని పద్దెనిమిది మద్యం బాటిళ్ళను స్వాధీన పరుచుకున్నామని ఒక ప్రకటనలో పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణారావు తెలిపారు. ఈ దాడులు అనధికారికముగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారికి ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. మరిన్ని దాడులు జరుపుతామని, ఇంకా ఎవరైనా ఈ నేరములు చేస్తున్నట్లైన వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్ట పరముగా అధిక మొత్తములో అపరాధ రుసుం రెండు లక్షల రూపాయల వరకు విధించడమే కాకుండా, కేసు నమోదు చేసి వారు ఉపయోగించినటువంటి వాహనమును స్వాధీన పరుచుకుంటామని, వారికి జైలు శిక్ష పడేటట్లు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలు విడనాడి మంచిగా మారాలని లేదంటే తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆయన తెలిపారు. విచ్చల విడిగా బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా మద్యం సేవించినట్లైన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కృష్ణారావు తెలిపారు.

ఇట్లు
కోట కృష్ణ రావు,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,
ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్,
పాతపట్నం.

# తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల సమావేశం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున పాతపట్నం నియోజకవర్గ బి ఎల్ ఏ 1 సిరిపురం త్రివేణి గారు పాల్గొని, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన బి ఎల్ ఏ 2ల పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా సిరిపురం త్రివేణి గారు మాట్లాడుతూ, ఈ రోజు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంతో పాటు ఐదు మండలాల్లో విడివిడిగా బి ఎల్ ఎ 1, బి ఎల్ ఏ 2, బిఎల్ఓ లతో సమావేశాలు నిర్వహించాలని తహసీల్దార్ గారిని కోరారు. ఓటరు జాబితాల నిర్వహణ, సవరణలు మరియు క్షేత్రస్థాయి సమన్వయంపై మరింత సమగ్రంగా చర్చించేందుకు ఇటువంటి సమావేశాలు ఉపయోగపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ డి ఎల్ ఏ 1 సిరిపురం త్రివేణి గారితో పాటు పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు, కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, రమేష్, పడాల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రూ.750కే 15 లక్షల ప్రమాద బీమా

**రాజమండ్రి :** పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక భరోసా కోసం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై బీజేపీ ఏపీ శ్రేణులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాయి. ఇందులో భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో పర్యటించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్... పోస్టల్ శాఖ ద్వారా కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల ప్రత్యేక నమోదు స్టాల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసం ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా ప్రధానమంత్రి మోదీ అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. చౌకగా, అతి తక్కువ ప్రీమియంతో సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా లైఫ్ ఇన్సూరెన్స్ (జీవిత బీమా) పథకాలను కేంద్రం అమలు చేస్తోందన్నారు. కేవలం రూ. 750 చెల్లిస్తే చాలు.. ఏకంగా రూ. 15 లక్షల ప్రమాద బీమా సదుపాయం లభిస్తుందని వివరించారు. అలాగే పోస్టల్ ఆఫీసుల ద్వారా మరెక్కడా లేనంత అత్యధిక వడ్డీ ఇచ్చే పలు పొదుపు పథకాలను మోదీ ప్రభుత్వం సమర్థంగా చేపడుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ లబ్ధిని ప్రజల ముంగిటకే తీసుకెళ్లేందుకు తాము ప్లాన్ చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ స్కీమ్స్‌లో ప్రజలు సులభంగా చేరేందుకు వీలుగా అన్ని నగరాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడమే మోదీ ప్రభుత్వ ధ్యేయమని, ఈ దేశాభివృద్ధి యజ్ఞంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

# ఇంటర్ రిజల్ట్స్ రిలీజ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ (ఐపీఏఎస్ఈ)-2026 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్ మనమిత్ర సేవ ద్వారా కూడా తెలుసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఇంప్రూవ్ మెంట్ పరీక్షల ద్వారా తమ ఫలితాలను మెరుగుపరుచుకున్న వారిని అభినందించారు. వారి పట్టుదల, కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 2,29,034 మంది విద్యార్థుల్లో 1,35,435 మంది (59 శాతం) తమ స్కోర్‌ను మెరుగుపరుచుకున్నారు. అలాగే 1,09,003 మంది అభ్యర్థుల్లో 42,379 మంది (39 శాతం) ఉత్తీర్ణత సాధించి ఫలితాలను మెరుగుపరుచుకున్నారు. రెండో సంవత్సరం ఫలితాల్లో 91,303 మంది విద్యార్థుల్లో 48,149 మంది (53 శాతం) మెరుగైన ఫలితాలు సాధించారు. మరోవైపు 1,02,018 మంది అభ్యర్థుల్లో 57,327 మంది (56 శాతం) ఉత్తీర్ణత సాధించి తమ ఫలితాలను మెరుగుపరుచుకున్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశంతో మొత్తం 1.83 లక్షల మందికి పైగా విద్యార్థులు తమ మార్కులను పెంచుకోగలిగారు. అలాగే సాధారణ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన దాదాపు లక్ష మంది విద్యార్థులకు మరో అవకాశం లభించడంతో వారు ఉన్నత విద్య వైపు అడుగులు వేయడానికి మార్గం సుగమమైంది. విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో ఉన్నత విద్యను కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని లోకేశ్ ఆకాంక్షించారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్..

## ఊఓఆం సరికొత్త కారిడార్ ప్లాన్



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలకమైన ప్రణాళికలను సిద్ధం చేసింది. నగరంలో వ్యక్తిగత వాహనాల సంఖ్య 80 లక్షలు దాటడంతో, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ద్వారా కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి గండిమైసమ్మ, ఎల్బీనగర్ నుంచి నాగోల్ వంటి ముఖ్యమైన ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రణాళికలో భాగంగా రహదారుల విస్తరణతో పాటు ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం , విద్యుత్, గ్యాస్ పైపులైన్ల కోసం భూగర్భంలో ప్రత్యేక మార్గాలు చేపట్టనున్నారు. దీనివల్ల రోడ్లను పదేపదే తవ్వాల్సిన అవసరం ఉండదు. అలాగే పాదచారులకు, దివ్యాంగులకు అనుకూలమైన ఫుట్‌పాత్‌లు, ర్యాంపులు, ఆధునిక బస్ షెల్టర్ల నిర్మాణం , సిగ్నల్ రహిత ప్రయాణం కోసం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లను కూడా నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా నగరంలో ట్రాఫిక్ వేగం ప్రస్తుతమున్న గంటకు 15 కిలోమీటర్ల నుండి 30-40 కిలోమీటర్లకు పెరగడమే కాకుండా, ప్రమాదాలు తగ్గడం , భూముల విలువలు పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని అంచనా. అయితే, భూసేకరణ , పనుల సమయంలో ఎదురయ్యే ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు సరైన ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు

### గ్రేటర్ చుట్టూ లింక్ రోడ్లు

మహానగరం హైదరాబాద్‌తో పాటు శరవేగంగా విస్తరిస్తున్న శివారు ప్రాంతాల రూపురేఖలను మార్చేలా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక సరికొత్త రవాణా వ్యూహాన్ని సిద్ధం చేసింది. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, ఐటీ కారిడార్‌ను ఇతర శివారు మండలాలతో సులభంగా అనుసంధానించేలా మరో 50 కొత్త లింక్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ఖరారు చేశారు. ప్రధాన జాతీయ రహదారులు, రేడియల్ రోడ్లను కలుపుతూ సాగే ఈ మిస్సింగ్ లింక్ రోడ్ల ప్రాజెక్టు.. గ్రేటర్ పరిధిలోని ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, నగర విస్తరణకు కొత్త ద్వారాలు తెరవబోతోందిహెచ్ఎండీఏ సిద్ధం చేసిన ఈ తాజా రోడ్ మ్యాప్‌లో తూర్పు మరియు ఉత్తర హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. ముఖ్యంగా ఉప్పల్-వరంగల్ హైవేను ఆనుకుని ఉన్న పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధితో పాటు నాగారం, దమ్మాయిగూడ, కీసర రూట్లలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేలా ఈ లింక్ రోడ్లను డిజైన్ చేశారు. మరోవైపు, శరవేగంగా పారిశ్రామికంగా, నివాస ప్రాంతాలుగా ఎదుగుతున్న మేడ్చల్, గుండ్లపోచంపల్లి కారిడార్ల నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు తక్కువ సమయంలో చేరుకునేలా అవుటర్ రింగ్ రోడ్ కి సమాంతరంగా, అనుసంధానంగా కొత్త రోడ్డు మార్గాలు ఈ ప్లాన్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. ఈ మెగా కనెక్టివిటీ ప్రకటన వెలువడటమే ఆలస్యం.. ఆయా కారిడార్లలోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక్కసారిగా కదలిక మొదలైంది. కొత్త లింక్ రోడ్లు ప్రయాణించబోయే గ్రామాలు, లేఅవుట్లలో భూముల ధరలకు డిమాండ్ భారీగా పెరిగింది. మౌలిక వసతుల కల్పన వేగవంతం కానుండటంతో.. ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలు చదరపు గజానికి కనీసం రూ.3,000 నుండి రూ.5,000 వరకు తక్షణమే పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ మార్కెట్ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. నిన్నమొన్నటి వరకు రవాణా సౌకర్యం సరిగా లేక వెనుకబడిన శివారు భూములు సైతం.. ఇప్పుడు ఈ లింక్ రోడ్ల మాస్టర్ ప్లాన్ ఎఫెక్ట్‌తో హాట్ కేకుల్లా మారుతున్నాయి. ఈ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. రోడ్డు కనెక్టివిటీ స్పష్టంగా ఉండటంతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ల్యాండ్ డెవలపర్లు, బిల్డర్లు పీర్జాదిగూడ, మేడ్చల్, శంషాబాద్ పరిసర బెల్ట్‌లలో వందలాది ఎకరాలలో కొత్త డీటీసీపీ, హెచ్ఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్లు, గేటెడ్ కమ్యూనిటీలను ప్లాన్ చేస్తున్నారు. నగరానికి దూరంగా ఉన్నా సరే, సులభంగా ఐటీ కారిడార్‌కు చేరుకునే వెసులుబాటు లభించనుండటంతో మధ్యతరగతి కొనుగోలుదారులకు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఈ శివారు ప్రాంతాలు ఇప్పుడు అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన గమ్యస్థానాలుగా మారుతున్నాయి.

# ఫారెస్ట్ శాఖ వర్సెస్ రెవెన్యూ శాఖ

**నిజామాబాద్ :** బోథ్ నియోజకవర్గ పరిధిలో అటవీ శాఖ, రెవెన్యూ శాఖల మధ్యన ఉన్న అటవీ భూముల లెక్క ఇప్పటికీ తేలక పోవడంతో కొంతమంది మొరం మాఫియా కీడుగాలకు అందినంత దోచుకునే అవకాశం లభించింది. దీంతో నేరడిగొండ బోథ్ ఇచ్చోడ బజార్హత్నూర్ మండలాల్లో విచ్చలవిడిగా మొరం వ్యాపారం కొనసాగుతున్నది. రాత్రిపూట మొరం మాఫియా మూట కాపలాదారులను పెట్టి విచ్చల విడిగా మొరం తవ్వుకు పోతున్నారు. నేరడిగొండ మండలం లోని 44వ నెంబర్ జాతీయ రహదారిని అనుకుని ఉన్న కుమారి చుట్టుపక్కల ఉన్న ఎర్ర మొరం గుట్టలు మొరం మాఫియా బంగారు బాతులా మారాయి. 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న ఎర్ర మొరం క్వారీని ఆనుకొని అటవీశాఖ భూమి ఉండడం ఆ భూమిలో ఏ కొంచెం తవ్విన అటవీ శాఖ వారు పట్టుకొని జరిమానాలు విధిస్తుండటంతో అక్రమ మొరం వ్యాపారులు రెవెన్యూ భూములపై దృష్టి సారించి విచ్చలవిడిగా తరలించకపోతున్నారు. లోకల్ నేరడిగొండ మండలంలోని వడూర్ ,రాజుల తాండ, బుద్ధికొండ, బోథ్ మండలంలోని పిప్పలదరి ,కొత్త కరత్వాడ ,బోత్, ధనుర్ , రఘునాథపూర్, సోనాల మండలంలోని సాకేర, కోట కె సోనాల టివి టి గ్రామాల పరిసరాలలో ఉన్న గుట్టలలో నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో తిప్పల ద్వారా మొరం తరలించకు పోతున్నారు . బోథ్ సోనాల మండలాల్లో అక్రమ మొరం తవ్వకాలు ప్రభుత్వ కార్యాలయాల ముందు నుండి పట్టపగలే మొరం ట్రాక్టర్లో తరలిస్తున్నారు. అడిగేవాడు లేకపోవడంతో మొరం మాఫియా పట్టపగలు గుట్టలను తవేసి మొరం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కొంతకాలం పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కంటూ అధికారుల వద్ద నుండి అనుమతులు పొంది బయట వ్యక్తులకు విచ్చలవిడిగా విక్రయించుకున్నారు.. సహజ వనరులు అయినా మొరం గుట్టలను పట్టపగలు రాత్రిపూట తవ్వకాలు కొనసాగిస్తూ విచ్చల విడిగా ఇసుక మొరం అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు భవనాలకు సమీపంలోని వాగుల నుండి నల్ల ఇసుకను పునాదులకు అవసరమైన పునాది రాళ్లను తరలిస్తున్నారు. పో చ్చర సమీపంలో నిర్మిస్తున్న ఓ ప్రైవేటు భవనానికి గ్రామం సమీపంలోని వాగులో నుండి నల్ల ఇసుక పునాది రాళ్లను తరలించిపోయారు. అక్రమ దందా కొనసాగుతున్న అటవీ శాఖ రెవెన్యూ శాఖల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి వాస్తవానికి మైనింగ్ అధికారుల నిబంధనల ప్రకారం మూడు ఫీట్ల కన్నా ఎక్కువ లోతుగా తగిలితే అవసరమైన అనుమతులు పొందాల్సి ఉంటుంది కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే కొత్త కర త్వాడ మిషన్ భగీరథ ట్యాంక్ కుడివైపున ఉన్న రెవెన్యూ గుట్టను 15 నుండి 20 ఫీట్ల వరకు తవ్వి మొరం తరలించారు. ఇంత బహిరంగంగా జరుగుతున్న ఈ వ్యాపారంపై అధికారులు చూడనట్లు వ్యవహరిస్తుండటంతో విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న బట్టలు తమవి కావలి అటవీశాఖ వారు పేర్కొంటుండగా రెవెన్యూ శాఖ వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ గుట్టలుగా పేర్కొంటున్న వాటి పైన ఉన్న చెట్లు అటవీ శాఖ వారివి అయితే గుట్టలేము రెవెన్యూ శాఖ వారిగుట్టపై చెట్లను కొడితే అటవీ శాఖ వారు కేసులు చేస్తుంటే మొరం తీసుకువెళ్తే తమకు సంబంధం లేదంటూ అటవీ శాఖ వారు చేతులెత్తేస్తున్నారు రెండు శాఖల సమన్వయ లోపం వల్ల కోట్లాది రూపాయల మొరం తరలిపోయింది .

# నిఘా నీడలో ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామం

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం**
**రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి**
**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**




**రాజన్న సిరిసిల్ల :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..."నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో జిల్లాలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సాంకేతికతతో నేరాలను అరికట్టి నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి. జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు చేపడుతూ, యువతను మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దేం దుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయా లు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలిప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిచాలని ప్రజలకు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమా లు నిర్వహిచమన్నారు. కోరుట్లపేట గ్రామంలో ఒక రోడ్డు ప్రమాదం జరగకపోవడం కోరుట్లపేట గ్రామ ప్రజల అవగా హనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, పరిమితి కి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని ,రాంగ్ రూట్‌లో ప్రయాణించ వద్దన్నారు. ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాల ను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్,ఎస్.ఐ రాహుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో టెస్లా షోరూమ్




**హైదరాబాద్ :** హైదరాబాద్ ఐటీ హబ్‌లో మరో గ్లోబల్ జెయింట్ కొలువుదీరింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టెస్లా ఎట్టకేలకు భాగ్యనగరంలో తన ప్రస్థానాన్ని అధికారికంగా ప్రారంభించింది. నాలెడ్జ్ సిటీ వేదికగా తన మొదటి ఎక్స్‌పీరియ్స్ సెంటర్‌ను ప్రారంభించడమే కాకుండా భారతీయ రోడ్లపైకి దూసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సరికొత్త మోడల్ జ వేరియంట్లను మార్కెట్‌లోకి విడుదల చేసింది. మీరు గనుక ఎలక్ట్రిక్ కార్ల ప్రేమికులైతే, మీ డ్రీమ్ కారు కేవలం ఒక క్లిక్ దూరంలో ఉంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ, మెరుపు వేగంతో దూసుకెళ్లే పికప్, సూపర్ ఛార్జింగ్ సౌకర్యాలతో టెస్లా ఇప్పుడు హైదరాబాద్ వాసులను పలకరిస్తోంది. ఈ కొత్త కార్ల ధర ఎంత? బుకింగ్స్ ఎలా చేసుకోవాలో చూద్దాం.

**నాలెడ్జ్ సిటీలో టెస్లా అడ్డా**

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని నాలెడ్జ్ సిటీలో టెస్లా తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించింది. భారత్‌లో టెస్లాకు ఇది ఐదో కేంద్రం. మొదటి సెంటర్‌ను ముంబైలో గత ఏడాది ప్రారంభించింది. ఇక్కడ వినియోగదారులు నేరుగా కార్లను చూడటమే కాకుండా, టెస్లా అడ్వైజర్ల సమక్షంలో కారులోని ఫీచర్లను క్షుణ్ణంగా తెలుసుకునేందుకు గైడెడ్ వాక్ రౌండ్స్ సౌకర్యం కూడా ఉంది. కేవలం షోరూమ్ మాత్రమే కాదు. బొల్లారంలో ఇండస్ట్రియల్ ఏరియాలో ఆఫ్టర్ సేల్స్ సర్వీసెస్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. టెస్లా లాంచ్ చేసిన వాటిలో 2026 మోడల్ వై ప్రీమియం రియర్ వీల్ డ్రైవ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దీని ప్రత్యేకతలు చూస్తే... ఇందులో 2,138 లీటర్ల స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది కేవలం 5.9 సెకన్లలోనే 0 నంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. దీని ప్రారంభ ధర 50, 89, 000 రూపాయలు కాగా, ఆరు లక్షల డౌన్ పేమెంట్‌తో సొంతం చేసుకోవచ్చు. నెలకు 39, 990 నుంచి ఈఎంఐ ప్రారంభమవుతుంది. పెద్ద కుటుంబాలకు కోసం టెస్లా మోడల్ వైఎల్‌ను తీసుకొచ్చింది. ఇందులో మూడు వరుసల సీటింగ్ ఉండటంతో డ్రైవర్, ప్యాసింజర్లకు కంఫర్ట్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. ఇది మరింత వేగంగా కేవలం 5.0 సెకన్లలోనే 0-100 కిలోమీటర్ల వేగాన్ని టచ్ చేస్తుంది. లాంగ్ జర్నీల కోసం కంగా 681కిలోమీటర్ల రేంజ్‌ను ఆఫర్ చేస్తోంది. దీని ధర 61, 99,000 నుంచి ప్రారంభమవుతుంది. డౌన్ పేమెంట్ 6.5లక్షలు చెల్లించి ఇంటికి తీసుకెళ్లొచ్చు. మిగతా అమౌంట్‌ను నెలవారిగా చెల్లించవచ్చు. ఈ కారు తీసుకోవాలంటే ఈఎంఐ 49, 990 రూపాయులుగా నిర్ణయించారు. టెస్లా ఇండియా హెడ్ శరద్ అగర్వాల్ ప్రకారం, ఈ కార్లలో రియల్ వరల్డ్ ఏఐని భారీ స్థాయిలో యూజ్ చేశారు. ఈ కార్లలో ఉన్న ప్రత్యేకత ఏంటంటే, ఇవి నిరంతరం డేటాను సేకరిస్తూ యూజర్లకు అద్భుతమైన సెల్ఫ్ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ముఖ్యంగా ఇండియాలోని టెస్లా కార్లలో సరికొత్త గ్రోక్ బాట్‌ను కూడా ఇంటిగ్రేట్ చేసినట్టు సంస్థ ప్రకటించింది. టెస్లా కార్లకు ఇతర కార్లలాగా రెగ్యులర్ మెయింటెనెన్స్ షెడ్యూల్స్ ఉండవు. ఏదైనా సమస్య వస్తే మెజారిటీ సమస్యలను రిమోట్ పద్ధతిలో ఫిక్స్ చేయవచ్చు. ఒక వేళ కుదరకపోతే 24/7 మొబైల్ సర్వీస్ అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో టెస్లా సూపర్ ఛార్జర్లు లేనప్పటికీ, త్వరలోనే వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే కేవలం 15నిమిషాల్లోనే 275 కిలోమీటర్లు ప్రయాణించేంత పవర్ అందుతుందని సంస్థ చెబుతోంది. టెస్లా కార్ల డెలివరీలు జులై 2026 నుంచి ప్రారంభంకానున్నాయి. వినియోగదారులు నేరుగా టెస్లా వెబ్‌సైట్ ద్వారా బుకింగ్స్ చేసుకోవచ్చు.

# సీసీఐ అమ్మకానికి కుట్ర



**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన కమిటీ అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ పునఃప్రారంభ విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో "హలో యువత చలో సీసీఐ పరిశ్రమ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. పరిశ్రమను అమ్మేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నామని మండిపడ్డారు.

**కుట్రతోనే నిర్లక్ష్యం**

నల్లజెండాలతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి సీసీఐ పరిశ్రమ వరకు యువత, నాయకులు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీసీఐ పరిశ్రమ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. పరిశ్రమలో స్క్రాప్‌గా మార్చిన ప్రాంతాలను మాజీ మంత్రి జోగు రామన్న, సీసీఐ సాధన కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందే యువత ఆశలు చెదిరిపోతుంటే అండగా నిలవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వలాభాల కోసం పరిశ్రమను తుక్కుగా మారుస్తున్నాయని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా పరిశ్రమలు లేని వెనుకబడిన జిల్లాగా ఉందని,సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే వేలాది మంది యువతీ యువకులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని రామన్న పేర్కొన్నారు. కేంద్ర నాయకులు బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్క్రాప్ టెండర్ల వ్యవహారంపై తాము ప్రశ్నించినప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతుండగా, వందేళ్లకు సరిపడా ముడి సరుకు ఉన్నప్పటికీ పరిశ్రమ పునఃప్రారంభానికి ఒత్తిడి తేవడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చర్చలు**

సీసీఐ అమ్మకాన్ని ప్రోత్సహించడం ద్వారా యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం తగదన్నారు. రానున్న రోజుల్లో ఆదిలాబాద్ ప్రజలు దీనిపై గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. సాధన కమిటీ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రులను కలిసి సీసీఐ పునఃప్రారంభం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి కే.టి.రామారావు ఆధ్వర్యంలో సీసీఐ పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నామని రామన్న పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల పక్షాన నిలవాలని కోరారు. సీసీఐ పరిశ్రమ అమ్మకం, స్క్రాప్ టెండర్ల పేరుతో జరుగుతున్న కుట్రలను సీసీఐ సాధన కమిటీతో కలిసి అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు.

# రైతు భీమా ఎగ్గొటేందుకు కుట్ర



**హైదరాబాద్ :** తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివ రకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించక పోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు.మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

**అవినీతిపై సమాధానం చెప్పలేరా**

తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా జగిత్యాల-ధర్మపురి పొలిటికల్ సర్కిల్స్‌లో హీట్ ఒక్కసారిగా పెరిగింది. కాంగ్రెస్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమపై వస్తున్న అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పలేక, లక్ష్మణ్ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారంటూ మండిపడ్డారు.ధర్మపురి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని కొప్పుల ఈశ్వర్ నేరుగా ఆరోపించారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌లు మాయమైపోతున్నాయన్నది పచ్చి నిజం కాదా అంటూ ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలను, ఈ అవినీతి లెక్కలను పక్కదారి పట్టించడానికి మంత్రి లక్ష్మణ్ కుల రాజకీయం చేస్తున్నారని కొప్పుల మండిపడ్డారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావును ఉద్దేశించి 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ మాట్లాడటం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగానే అవినీతిపై మాట్లాడే ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని కొప్పుల ఈశ్వర్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. అయితే మంత్రి పదవిని వదులుకోవడం అంత సులభం కాదని.. ఎన్నో కష్టాలు పడి, ఎన్నో ప్రయత్నాల తర్వాత ఈసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసేంత ధైర్యం అస్సలు లేదంటూ ఎద్దేవా చేశారు.

## వర్షాలు సంవృద్ధిగా కురవాలని వన దేవతకు ఆదివాసుల పూజలు



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవతకు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశు వులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాది రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలి.. డీఈవో ప్రశాంత్ రెడ్డి



**చిగురుమామిడి :** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ప్రశాంత్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట గదులను, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, పాఠ్యపుస్తకాలు, నోట్స్ పంపిణీ, ల్యాబ్, మొదలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు. సెల్ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయప్రద, ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి, సరిత, భాషబత్తిని ఓదెలు కుమార్, తిరుపతి, వేణు, సూర్య ప్రకాష్, పవన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20 తర్వాత వానలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4-5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20-21 వరకు సమయం పట్టవచ్చు. ఈ లోగా పలుచోట్ల సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఆ తర్వాత 2-3 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.

## తిరుమలలో మా ఇంటి బంగారం టీమ్

**తిరుమల :** స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి-యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు చిత్ర విజయం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్, ప్రమోషన్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

## సాయికృష్ణ ఘటనకు జనసేనకు సంబంధం లేదు

**విజయవాడ :** కృష్ణలంకకు చెందిన గాదే సాయికృష్ణ విషయములో జరిగిన సంఘటనకు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధమూ లేదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు స్పష్టం చేసారు. ఈ విషయంపై వైఎస్ఆర్సిపి కావాలనే రాజకీయం చేస్తుంది. రాష్ట్రంలో ఏది జరిగిన అది పవన్ కళ్యాణ్ గారికి మరియు జనసేన పార్టీకి ఆపాదించి మాట్లాడటం మరియు కులం పేరుతో నీచ రాజకీయాలు చేయడం వైసిపి మానుకోవాలి.

## బిజినెస్


# ఏకంగా 80 శాతం మందిని తొలగించిన టెక్ సీఈవో




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇప్పుడు దాదాపు ఉద్యోగులందరి వృత్తిగత జీవితంలో భాగమైపోయింది. కంపెనీలు రెండు మూడేళ్ల క్రితం నుంచే ఏఐ వెంట పడుతున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులకు ఏఐ నైపుణ్యాలు తప్పనిసరి అయిపోయాయి. ఏఐ స్కిల్స్ లేని, నేర్చుకోని ఉద్యోగులను కంపెనీలు నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నాయి. అమెరికాలోని టెక్సాస్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'ఇగ్నైట్‌టెక్' సీఈవో ఎరిక్ వాఘన్ తీసుకున్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఏఐ వినియోగాన్ని స్వీకరించడానికి నిరాకరించిన ఉద్యోగులను సంస్థ నుంచి తొలగించి, దాదాపు 80 శాతం మంది సిబ్బందిని కొత్త వారితో భర్తీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఇటీవల నిర్వహించిన ఫార్చ్యూన్ బ్రెయిన్‌స్టార్మ్ టెక్ కార్యక్రమంలో వెలుగులోకి వచ్చాయి. జనరేటివ్ ఏఐ వ్యాపార ప్రపంచాన్ని పూర్తిగా మార్చేస్తుందని భావించి 2023లో తమ సంస్థను "ఏఐ-ఫస్ట్" మోడల్‌లోకి మార్చే కార్యక్రమాన్ని ఇగ్నైట్‌టెక్ సీఈవో ఎరిక్ వాఘన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రతి వారం "ఏఐ మండేస్" పేరుతో ఒక రోజంతా ఉద్యోగులు ఏఐ ప్రాజెక్టులపైనే పనిచేయాలని నిబంధన పెట్టారు. ఏఐ టూల్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ కోర్సులు నేర్పించడానికి కంపెనీనే ఖర్చు భరించేది. బయటి నుంచి నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహించేది. ఇందు కోసం కంపెనీ తన మొత్తం పేరోల్‌లో సుమారు 20 శాతం వరకు వెచ్చించినట్లు వాఘన్ తెలిపారు. అయితే ఈ మార్పును ఉద్యోగులంతా సమానంగా స్వీకరించలేదని, ముఖ్యంగా సాంకేతిక విభాగాల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురైందని వాఘన్ చెప్పారు. శిక్షణ, ప్రోత్సాహకాలు ఉన్నప్పటికీ కొందరు ఏఐ వినియోగాన్ని పూర్తిగా తిరస్కరించడంతో 2023 నుంచి 2024 తొలి త్రైమాసికం మధ్య వందలాది మంది ఉద్యోగులను తొలగించి కొత్త వారితో భర్తీ చేయాల్సి వచ్చిందన్నారు. "ఇది మా లక్ష్యం కాదు. కానీ కొత్త నైపుణ్యాలు నేర్పడం కంటే మనస్తత్వాన్ని మార్చడం కష్టమైంది" అని ఆయన వ్యాఖ్యానించారు. వివాదాస్పదమైన ఈ నిర్ణయాన్ని ఇప్పటికీ సమర్థిస్తున్న వాఘన్, అదే పరిస్థితి మళ్లీ వస్తే ఇదే నిర్ణయం తీసుకుంటానని కూడా పేర్కొన్నారు. అయితే ఇతర సంస్థలూ విధానాన్ని అనుసరించాలని తాను సిఫార్సు చేయనని స్పష్టం చేశారు. ఏఐ స్వీకరణ కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాకుండా సంస్థ సంస్కృతిలో కూడా మార్పు అనేది ఆయన అభిప్రాయం. "ఉద్యోగులు సంస్థ లక్ష్యాలతో ఏకీభవించకపోతే శిక్షణ లేదా వ్యూహాలు మాత్రమే సరిపోవు" అని అన్నారు.

# త్వరలో జియో ఐపీవో!

**న్యూఢిల్లీ :** భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూకు రంగం సిద్ధమవుతున్నది. ఎప్పుడెప్పుడా? అని ఎదురుచూస్తున్న దేశీయ టెలికాం రంగ దిగ్గజం రిలయన్స్ జియో ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) అతి త్వరలోనే రాబోతున్నట్టు సమాచారం. ఏకంగా రూ.38,000 కోట్ల (4 బిలియన్ డాలర్లు) నిధుల సమీకరణతో ఈ మెగా ఐపీవో రాబోతుండగా.. నేడో, రేపో దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ వద్ద రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ కంపెనీ వర్గాలు దాఖలు చేస్తాయని తెలుస్తున్నది. కాగా, జియో మాతృ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వాటాదారుల 49వ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) శుక్రవారం జరుగనున్నది. దీనికి ముందే జియో షేర్ల పబ్లిక్ ఇష్యూకు సంబంధించిన ప్రక్రియను సెబీ దగ్గరకు అధికారికంగా తీసుకెళ్లాలని ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ భావిస్తున్నట్టు చెప్తున్నారు. అందుకు అనుగుణంగా అడుగులు పడితే ఈ మెగా ఐపీవో ఇక ఎంతో దూరంలో లేదని చెప్పవచ్చు. ఇప్పటికైతే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద ఐపీవోగా హ్యుందాయ్ మోటర్ ఇండియా 3.3 బిలియన్ డాలర్ల పబ్లిక్ ఇష్యూనే ఉన్నది. జియో రాకతో ఈ రికార్డు చెరిగిపోనున్నది. కాగా, జియో సంస్థ విలువ 130-180 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా.




**మదుపర్లలో ఆసక్తి**

రిలయన్స్ జియో షేర్లను సొంతం చేసుకొనేందుకు అటు విదేశీ, ఇటు దేశీయ మదుపర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలో మూడో, దేశంలో అతిపెద్ద మొబైల్ నెట్‌వర్క్ సంస్థగా ఉన్న జియోలో పెట్టుబడులు లాభిస్తాయన్న భావన అంతటా వ్యక్తమవుతున్నది మరి. దేశ జనాభాకు తగ్గట్టుగా టెలికాం వ్యాపారం కూడా విస్తరిస్తుండటం.. జియోకు కలిసొచ్చే అంశమని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందుకే జియో ఐపీవోకు భారీ ఆదరణ రావచ్చున్న అంచనాలూ గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. ఇక అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం సంకేతాలతో మార్కెట్లు కూడా తిరిగి లాభాల బాట పట్టాయి. ఈ ట్రెండ్ ఇలాగే ఉంటే జియోతోపాటు మరికొన్ని సంస్థలు కూడా ఐపీవోలతో సందడి చేయవచ్చున్న విశ్లేషణలున్నాయి.

**రిలయన్స్‌కు సవాళ్లు**

ఈ ఏడాది రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు స్టాక్ మార్కెట్లలో సవాళ్లు ఎదురవుతున్నాయి. గల్ఫ్ ఉద్రిక్తతల నడుమ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవుతున్నాయి. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా కంపెనీ షేర్ల విలువ 15.39 శాతం పడిపోయింది మరి. అయితే పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడే దిశగా అడుగులు పడుతున్న నేపథ్యంలో షేర్లు మళ్లీ లాభాల్లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో జియో రాక.. రిలయన్స్‌కు అదనపు జోష్‌ను ఇవ్వగలదన్న అంచనాలూ ఉన్నాయి. కాగా, 2020లో 13 అంతర్జాతీయ సంస్థాగత మదుపర్ల నుంచి రూ.1.5 లక్షల కోట్ల నిధులను జియో సమీకరించింది. ఇందులో గూగుల్, మెటా, సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, విస్టా ఈక్విటీ, కేకేఆర్, సిల్వర్ లేక్, జనరల్ అట్లాంటిక్, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, టీపీజీ, ఎల్ క్యాటర్టన్, ఇంటెల్ క్యాపిటల్, క్వాల్‌కామ్ వెంచర్స్ వంటివి ఉన్నాయి. దేశీయ భారీ సంస్థాగత నిధుల సమీకరణల్లో ఇది కూడా ఒకటిగా నిలిచింది. అంతేగాక రుణ రహిత సంస్థగా జియో ప్లాట్‌ఫామ్‌ను నిలబెట్టింది. 4జీ, 5జీ మొబైల్ సర్వీసులతోపాటు బ్రాడ్‌బాండ్, ఇతరత్రా డిజిటల్ సేవలను జియో అందిస్తున్న సంగతి విదితమే.

## ఎన్నారైల బ్యాంక్ డిపాజిట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం




భారత ఆర్థిక వ్యవస్థకు విదేశీ మారకద్రవ్య ప్రవాహాలను పెంచే దిశగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నారైలు , ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా నుంచి అధిక మొత్తంలో డిపాజిట్లను ఆకర్షించేందుకు ఎంపిక చేసిన నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్, ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ డిపాజిట్లపై అమలులో ఉన్న వడ్డీ రేటు పరిమితులను తాత్కాలికంగా తొలగించింది. ఈ సడలింపు 2026 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. ఆర్బీఐ తాజా మార్గదర్శకాల ప్రకారం.. మూడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలపరిమితి గల తాజా ఎన్ఆర్ఈ డిపాజిట్లపై బ్యాంకులు తమ అవసరాలకు అనుగుణంగా అధిక వడ్డీ రేట్లు ప్రకటించవచ్చు. అలాగే మూడు నుంచి ఐదు సంవత్సరాల కాలపరిమితి గల కొత్త ఎఫ్‌సీఎన్ఆర్‌బీ డిపాజిట్లపై కూడా ఇప్పటివరకు ఉన్న వడ్డీ పరిమితులు వర్తించవు. ఈ సడలింపు కొత్తగా సమీకరించే డిపాజిట్లకే కాకుండా, మెచ్యూరిటీ అనంతరం పునరుద్ధరించే అర్హత గల డిపాజిట్లకు కూడా వర్తిస్తుంది. ఇప్పటి వరకు ఎన్ఆర్ఈ డిపాజిట్లపై వడ్డీ రేట్లు సమాన కాలపరిమితి గల దేశీయ రూపాయి టర్మ్ డిపాజిట్ల కంటే ఎక్కువగా ఉండకూడదనే నిబంధన అమల్లో ఉండేది. అలాగే ఎఫ్‌సీఎన్ఆర్‌బీ డిపాజిట్లపై కూడా నిర్దిష్ట పరిమితులు ఉండేవి. ఇప్పుడు ఆ పరిమితులు తొలగించడంతో బ్యాంకులు ఎన్నారై డిపాజిట్ల కోసం మరింత పోటీగా వడ్డీ రేట్లు ప్రకటించే అవకాశం ఏర్పడింది. ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి, ముడి చమురు ధరల పెరుగుదల, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి వంటి అంశాల నేపథ్యంలో విదేశీ కరెన్సీ ప్రవాహాలను పెంచేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ఈ నెల ప్రారంభంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల కాలపరిమితి గల తాజా ఎఫ్‌సీఎన్ఆర్‌బీ డిపాజిట్లకు సంబంధించిన పూర్తి హెడ్జింగ్ వ్యయాన్ని తానే భరిస్తామని కూడా ప్రకటించింది. అంతేకాకుండా ఈ డిపాజిట్లను సీఆర్ఆర్, ఎస్ఎల్ఆర్ నిబంధనల నుంచి కూడా తాత్కాలికంగా మినహాయించింది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం.. ఇప్పటికే పలు బ్యాంకులు అమెరికన్ డాలర్ ఆధారిత ఎఫ్‌సీఎన్ఆర్‌బీ డిపాజిట్లపై 6 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీ రేట్లను ప్రకటించాయి. చిన్న, మధ్య తరహా బ్యాంకులు డిపాజిట్ల కోసం మరింత ఆకర్షణీయమైన రేట్లు ప్రకటించే అవకాశముందని బ్యాంకింగ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఎన్ఆర్వో ఖాతాల నుంచి ఎన్ఆర్ఈ ఖాతాలకు బదిలీ చేసిన నిధులకు ఈ ప్రత్యేక మినహాయింపు వర్తించదని ఆర్బీఐ స్పష్టం చేసింది.

# క్రోయేషియాపై ఇంగ్లాండ్ ఘన విజయం..

# 4-2తో సూపర్ విక్టరీ!


ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ ా ఓపెనింగ్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ టీమ్ అద్భుత ప్రదర్శన చేసింది. టెక్సాస్‌లోని డల్లాస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో క్రోయేషియాపై 4-2 తేడాతో ఇంగ్లాండ్ ఘన విజయం సాధించి తమ వరల్డ్ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. కొత్త హెడ్ కోచ్ థామస్ తుచెల్ నేతృత్వంలో ఇంగ్లాండ్‌కు ఇది తొలి మేజర్ టోర్నమెంట్ విజయం.

ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ స్టార్ ఆటగాడు హ్యారీ కేన్ రెండు గోల్స్‌తో చెలరేగాడు. మ్యాచ్ 12వ నిమిషంలో లభించిన పెనాల్టీని గోల్‌గా మలిచి ఇంగ్లాండ్‌కు తొలి ఆధిక్యాన్ని అందించిన కేన్. ఆ తర్వాత 42వ నిమిషంలో హెడర్ ద్వారా మరో అద్భుత గోల్ చేశాడు. ఈ గోల్‌తో ఇంగ్లాండ్ తరఫున అత్యధిక వరల్డ్ కప్ గోల్స్ (10 గోల్స్) చేసిన గ్యారీ లినెకర్ రికార్డును కేన్ సమం చేశాడు.



మరోవైపు ఇంగ్లాండ్ డిఫెన్స్ లోపాలను వాడుకుంటూ క్రోయేషియా మొదటి సగంలో గట్టి పోటీనిచ్చింది. 36వ నిమిషంలో మార్టిన్ బాతురినా, ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి పెటార్ ముసా గోల్స్ చేయడంతో తొలి సగం ముగిసేసరికి స్కోరు 2-2 తో సమమైంది. ఇక రెండో సగంలో ఇంగ్లాండ్ ఆటతీరు పూర్తిగా మారిపోయింది. కోచ్ తుచెల్ ఇచ్చిన హాఫ్-టైమ్ స్పీచ్ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు తెలుస్తుంది. దీంతో సెకండ్ హాఫ్ ప్రారంభమైన కేవలం రెండు నిమిషాలకే (47వ నిమిషంలో) యువ స్టార్ జూడ్ బెల్లింగ్‌హామ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో ఇంగ్లాండ్‌ను 3-2 ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత మ్యాచ్ ముగియడానికి మరో ఐదు నిమిషాలు ఉండనగా (85వ నిమిషంలో), సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మార్కస్ రాష్‌ఫోర్డ్, బుకాయో సాకా అందించిన పాస్‌ను గోల్‌గా మలిచి ఇంగ్లాండ్ విజయాన్ని 4-2 తో ఖాయం చేశాడు. దీంతో దాదాపు 15 ఏండ్ల తర్వాత ఒక స్టార్ జట్టును ఇంగ్లాడు జట్టు మట్టికరిపించింది. ఇక ఈ గ్రూప్‌లో ఇంగ్లాండ్ తమ తదుపరి మ్యాచ్‌లో ఘనాతో, క్రోయేషియా జట్టు పనామాతో తలపడనున్నాయి

## బీసీసీఐ కీలక నిర్ణయం!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2027 సీజన్‌కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక ప్రకటన చేసింది. క్యాష్ రిచ్ లీగ్ ఇరవయ్యవ ఎడిషన్.. గత సీజన్‌తో పోలిస్తే దాదాపు రెండు వారాల ముందే ఆరంభం అవుతుందని వెల్లడించింది. కాగా గతేడాది ఐపీఎల్ మార్చి 28న మొదలై.. మై 31న ఫైనల్‌తో ముగిసిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్ వేదికగా జరిగిన టైటిల్ పోరులో.. డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. గుజరాత్‌ను చిత్తు చేసి ట్రోఫీని ముద్దాడింది. ఇక వచ్చే సీజన్ విండో గురించి బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా కీలక వ్యాఖ్యలు చేశాడు. ౹ా×తో మాట్లాడుతూ.. మార్చి 10 నుంచి మే 15 మధ్య టోర్నీ నిర్వహణ కోసం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపాడు. "ఈ ఏడాది ఐపీఎల్ 28 మార్చిలో మొదలై.. మే 31న ముగిసింది. నిజానికి మే 15 తర్వాత చాలా చోట్ల వాతావరణం కారణంగా ఇబ్బందులు తలెత్తాయి. కొన్నిచోట్ల ముందుగానే రుతుపవనాల రాకతో వర్షం పడింది. అందుకే వచ్చే ఏడాది నుంచి షెడ్యూల్ మార్చాలని అనుకుంటున్నాం. ఇందుకు సంబంధించి మా జనరల్ మేనేజర్‌కు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాను. మార్చి 10- మే 15 మధ్య టోర్నీ జరిగేలా షెడ్యూల్ వీలు అవుతుందో చూడమన్నాను. ప్లే ఆఫ్స్, ఫైనల్‌కు వర్షం అడ్డంకిగా మారకుండా ముందుగానే చర్యలు తీసుకోవాల్సి ఉంది. వాతావరణ పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడడం కంటే షెడ్యూల్‌లో మార్పు చేస్తే బాగుంటుందనే యోచనలో ఉన్నాము" అని దేవజిత్ సైకియా తెలిపాడు.

## స్పోర్ట్స్

# భారత హాకీ స్టార్ మన్‌ప్రీత్ సింగ్ సరికొత్త రికార్డు.. దిలీప్ టిర్కీ రికార్డు బ్రేక్



భారత హాకీ జట్టు స్టార్ ఆటగాడు మన్‌ప్రీత్ సింగ్ చరిత్ర సృష్టించాడు. దేశం తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. నెదర్లాండ్స్‌లోని రోటర్‌డామ్‌లో జర్మనీతో జరిగిన ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగడం ద్వారా మన్‌ప్రీత్ తన 413వ మ్యాచ్ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో హాకీ ఇండియా ప్రస్తుత అధ్యక్షుడు దిలీప్ టిర్కీ పేరిట ఉన్న 412 మ్యాచ్‌ల రికార్డును మన్‌ప్రీత్ అధిగమించాడు. ఈ చారిత్రక ఘనతను గుర్తిస్తూ హాకీ ఇండియా.. మన్‌ప్రీత్ సింగ్‌ను అభినందించి, రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. పదిహేనేళ్లుగా భారత హాకీ జట్టుకు మన్‌ప్రీత్ గుండెకాయలా నిలుస్తున్నాడని, ఆయన నిలకడ అసాధారణమని కొనియాడింది. 2011లో 19 ఏళ్ల వయసులో భారత జట్టులోకి అడుగుపెట్టిన మన్‌ప్రీత్, టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు సాధించిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ప్రపంచంలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో మన్‌ప్రీత్ ఐదో స్థానంలో నిలువడం విశేషం. ఈ మైలురాయిపై మన్‌ప్రీత్ సింగ్ స్పందిస్తూ.. 'భారత్ తరఫున ఇన్ని మ్యాచ్‌లు ఆడటం గర్వంగా ఉంది. ఈ విజయాన్ని నా సహచరులకు, కుటుంబసభ్యులకు అంకితం చేస్తున్నా' అన్నాడు. ఒలింపిక్ స్వర్ణం, ప్రపంచ కప్ గెలువాలనేదే తన లక్ష్యమని ఆయన స్పష్టంచేశాడు. హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ మాట్లాడుతూ.. 'మన్‌ప్రీత్ అంకితభావం, నిలకడకు ఈ రికార్డు నిదర్శనం. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తి' అని ప్రశంసించారు. హాకీ ఇండియా సెక్రెటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మన్‌ప్రీత్‌ను ప్రశంసించారు.



## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. ఆసక్తికరంగా టీజర్!


బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## కాజల్ అగర్వాల్ 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ విడుదల.!

బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ ఢ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.



## 'పెద్ది' రీలోడెడ్.. 5 నిమిషాల కొత్త సీన్లతో థియేటర్లలోకి రామ్ చరణ్ స్పోర్ట్స్ డ్రామా!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.



## విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్: గ్రాండ్‌గా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు!

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి అధికారికంగా శ్రీకారం చుట్టుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు ఈరోజు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి సందడి చేశారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## కోలీవుడ్‌లో ఫెస్టివల్ ఫైట్.. దీపావళికి తలపడుతున్న రజనీకాంత్, ధనుష్!

కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొనగా, డీల్ దాదాపు ఫైనల్ స్టేజ్‌లో ఉంది. అంతేకాదు, ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ క్లాష్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,